REGD. NO. A. 40 విడి ప్రతి 12 నయాపైసలు 14-3-58 శుక్రవారం

# జమీన్ రైతు

సంపుటి 30 : మేనేజింగు ఎడిటరు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి : సంచిక 11

## శ్రీ గోపాలరెడ్డిగారికి కేంద్ర ఆర్థిక మంత్రిత్వం: శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారికి రాష్ట్ర సచివత్వం

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖామాత్యులు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు కేంద్రమంత్రి మండలిలో ఆర్థికవ్యవహారాల శాఖ స్టేట్ మినిస్టరుగా నియమింపబడ్డారు. వీరి క్రింద వుపమంత్రిగా శ్రీమతి తారకేశ్వరి సిన్హా పనిచేస్తారు.

శ్రీ గోపాలరెడ్డిగారిని కేంద్ర మంత్రివర్గంలో చేరవలసిందిగా ప్రధాని నెహ్రూ అహ్వానించడం, వారు నెల్లూరుకు రాకముందే తన సమ్మతిని తెల్పడం జరిగిపోయింది. ఇప్పుడు వారు కేంద్రమంత్రిగా నియామకమైనట్లు అధికార ప్రకటనగూడా యీరోజు ఢిల్లీలో వెలువడినట్లు హైదరాబాదునుండి తెలుస్తున్నది త్వరలో, బహుశా 20 తేది ప్రాంతంలో, వారు పోయి ప్రమాణం స్వీకరించవచ్చుననిగూడా తెలుస్తున్నది.



శ్రీ గోపాలరెడ్డిగారి స్థానంలో, ఆంధ్ర మంత్రివర్గంలోకి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు తీసుకోబడవచ్చుననేదిగూడా దృఢపడినట్లు 14 తేది వుదయం హైదరాబాదునుండి వచ్చిన టెలిఫోను వార్త తెల్పుతున్నది.

గోపాలరెడ్డిగారు కేంద్రమంత్రిగావడం, శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు వారి స్థానంలో తీసుకోబడడం నెల్లూరు మండలీయులకు గర్వకారణం; వారి ఆత్మీయులకు, అభిమానులకు, ఆనందదాయకము.

మంత్రిగా శ్రీ గోపాలరెడ్డిగారు మద్రాసు, ఆంధ్రరాష్ట్రాల్లో దాదాపు 10 సంవత్సరాలు పనిచేశారు. ఆంధ్ర రాజకీయాలలో రెండు దశాబ్దాలనుండి ప్రముఖ వ్యక్తిగా వుంటున్నారు. సంస్థపట్ల, అగ్రనాయకులపట్ల అచంచలమైన భక్తి, ఒడిదుడుకులు లేని రాజకీయ గమనము, ఆదర్శప్రాయమైన అధికారనీతి – గోపాలరెడ్డిగారి ఔన్నత్యంలోని రహస్యం. చౌకగా ప్రజాభిమానాన్ని పొందుటకు అడ్డదారులు తొక్కకుండడం, తన అభిప్రాయాలను నిర్భయంగా ప్రకటించడం వారిలోని విశిష్టత. గ్రూపురాజకీయాలకు, ముఠా పెత్తనానికి అవసరమైన పదును మాత్రం వారిలో వెలితిపడింది. ఆంధ్రప్రదేశ్ అవతరణ సందర్భంలో ఓడిపోయినగూడా, ఎంతో సీనియారిటీ, అనుభవము, అర్హతలుగలవారు, తనక్రింద మంత్రిత్వంచేసిన వ్యక్తి మంత్రివర్గంలో సభ్యుడుగా చేరడం, రాష్ట్రంలో విమర్శలకు గురియైనా, గోపాలరెడ్డిగారు నెహ్రూ పంత్ ఢేబర్ వంటి అగ్రనాయకుల అభిమానానికి పాత్రులగుటకు దోహదమిచ్చింది. ఆనాడు పంతు, గోపాలరెడ్డిగారికి ఎంతో మంచి భవిష్యత్తు వున్నదని తాను వ్రాసిన జాబులో వెల్లడించారు. అగ్రనాయకులు



ఆనాడు తనపట్ల కనపరచిన సదభిప్రాయాన్ని, అభిమానాన్ని గమనించే, గోపాలరెడ్డిగారు వారి ఆదేశాన్ని త్రోసివేయలేక పోయారు. తన అంతస్థుకు తగ్గకపోయినా, మంత్రిత్వం మీద మోజు లేకపోయినా, విమర్శలకు గురికాగలననేది తెలిసినా – వారు సంజీవరెడ్డి మంత్రివర్గంలో చేరడానికి కారణం – అగ్రనాయకుల ఆదేశాన్ని శిరసావహించాలనే

—తరువాయి 7.వ పేజీలో

ప్రతియింట నుండదగిన సంజీవిని!

**ఆరోగ్య లేహ్యము**

మీరు ప్రతిదినము రాత్రి కాలని ఆరోగ్యలేహ్యము సేవించిన ప్రాతఃకాలే ఒక్కసారి సాఫీగా మలమును విసర్జింపజేయును. మలబద్ధకము, అజీర్ణము, పాండు మొదలగు రోగాల్ని శరీరమునందు పుష్టిని కలుగజేయును. రక్తశుద్ధి, రక్తవృద్ధి పరచును మెదడును దేహమును బలపరచి ఆరోగ్యముగా నుంచును.

అజీర్ణము, ఆకలిమాంద్యము, కడుపునొప్పి, వుబ్బరము, పులితేపులు, వాత పైత్యము, కీళ్లనొప్పులు, మంటలు, తిమ్మిర్లు, నిద్రరాకుండుట ఇత్యాదులను పోగొట్టుటలో అమోఘమైన దివ్యౌషధము. మలబద్ధకమున్నవారు నిర్లక్ష్యము చేయక ఆరోగ్య లేహ్యమును సేవించి మలబద్ధకమును మాన్పుకొనెదరు. లేనిచో వివిధ రోగాలకు గురియై శరీరమున లేని ఆరోగ్యమును పాడుచేయును. ఇది బిడ్డలు మొదలు వృద్ధులవరకు, గర్భిణీ స్త్రీలు సహితము వుపయోగించవచ్చును. పథ్యమేమియు లేదు.

20 తులముల డబ్బీ **2-0-0** శాంపిల్ డబ్బీ **0-6-0**

అన్ని మందుల షాపులలో దొరకును.

— బాబిలాల్ ఫార్మసి —

సుబేదారుపేట :: నెల్లూరు.




# సుగ్రీవ పట్టాభిషేకము

( గత సంచిక తరువాయి )

కోపయూపిరితో ప్రథమిసైబడియున్న వాలి యప్పుడు మెల్లగా కండ్లుతెరచి ఇటు నటు జూచి దాపుననున్న సుగ్రీవునిగని నోరు దెరచి ప్రేమమీరిన మాటలతో "తమ్ముడా! బలీయమైన విధివలన నేను నీ కపాయము చేసితిని గాని నా బుద్ధిపూర్వకముగా నొనర్చిన పనిగాదు. తోబుట్టువులైన మనమిద్దరము స్నేహితులమైయుండి సంతోషముతో రాజ్యపాలనము గావించుకొను భాగ్యము మనకు లేకపోయెను. కనుకనే మన కిట్టివైరము సంభవించెను. దైవవిధానము తప్పింప నెవరికి తరము? నాయనా! జరిగినదానినిగూర్చి చింతించుట గతజలసేతుబంధనము. నాకు మరణమాసన్నమగుచున్నది. నీవు రాజ్యమును చేపట్టుము. సుగ్రీవా! నాకడపటిదశలో నా ప్రియపుత్రుడు అంగదుని నీ చేతులకు ఒప్పగించుచుంటిని. వాడు పసివాడు; గారాబు బిడ్డ; బుద్ధిమంతుడు; నీతో సరితూగగల శౌర్యవంతుడు. కావున నీవును వాని నాదరించి వాని కోరికలదీర్పుము. నీవు వానికి తండ్రివై వానిని పుత్రునివలె దయతో కాపాడుము. వాడు నీకు రాక్షససంహారమున తోడ్పడగలడు. ఇదియే నా తుదికోరిక. సుషేణుని పుత్రికయైన తార నిరపరాధి. తగిన గృహిణి. తార మనము తలపెట్టు కార్యములందు చిక్కులను విడదీసి విశదపరచును; దూరదృష్టికలది. రాబోవు ఆపదలను పసికట్టి తెలుపుటయందు కడుసమర్థురాలు; పూర్వాలోచన పరురాలు; ఆమె చెప్పిన కార్యము నిశ్చయముగా జరుగును. కాబట్టి నీవు ఏ సందర్భములోను ఆమె హితబోధను తిరస్కరింప వలదు. తమ్ముడా! నాకు దేవేంద్రునిచే నొసంగబడిన ఈ పసిండి హారము నీవు ధరించి, సుస్తము అపూర్వకీర్తిని పొందుము. లేకున్న నేను మరణించిన ఈ హారము కాంతి క్షీణించును." అని సోదరప్రేమను వెల్లడించెను.

అన్న ప్రియమైన మాటలను విని సుగ్రీవుడు వాలినొంది ఖిన్నవదనుడై అన్న ఆనతి మేరకు బంగారుమాలను గైకొనెను. చావ సిద్ధమైయున్న వాలి తరువాత తన చెంతనున్న అంగదునిజూచి "నాయనా! నా వియోగమును భరించి, దేశకాలపరిస్థితుల నెఱింగి, కష్టసుఖములకోర్చి నీ పినతండ్రిమాటచొప్పున నడచుకొనుము. సుగ్రీవుడు ఇక మీకురాజు. అతనికి నీవు విశ్వాసపాత్రుడవైయుండి భయభక్తులతో సేవచేయుము. మిర్వురకలిగి జాగరూకతో మెలంగుము. అధికముగ చెలిమి, చెలిమిలేమి—ఈ రెండును దోషములే. కావున నీవు సామాన్యముగా నుండుము." అని ఆయాసముతోడ పుత్రునికి హితవు చెప్పి గ్రుడ్లుతేలవేసెను. మొదలునరికిన మహావృక్షమునకు చుట్టుకొనిన తీగెవలె నేలగూలినట్టి వాలిని పెనవేసికొనిన తార నేలబడి దొర్లాడుచుండెను. అప్పుడు నీలుడను వానరశ్రేష్ఠుడు వాలి హృదయకుహరమున నాటుకొనియుండిన అమ్మును మృదువుగా లాగెను. వెంటనే గాయమునుండి నెత్తుటిధారలు వెల్లువలై పారెను. వాలి ప్రాణవాయువులు దేహమును వీడెను.

మృతుడైన వాలి దేహమును తన కన్నీటిచే తడుపుచు తార ఎలుగెత్తి శోకించుచు పుత్రునిగని, "కుమారా! నీతండ్రి కడపటి దర్శనము జేయుము. కడసారిగా నీతండ్రిగారికి మ్రొక్కుము" అని చెప్పగా అంగదుడు లేచి తన తండ్రి పాదములకు మ్రొక్కెను. మరల తార భర్తనుగూర్చి, "ఓ నాథా! నీ పుత్రుడు అంగదుడు మ్రొక్కుచున్నాడు. వానిని 'చిరంజీవి గమ్ము' అని దీవింపకేల యున్నావు. అయ్యో! నేను విధవనైతినిగదా. పెనిమిటిని గోల్పోయిన స్త్రీ ఎంతమంది పుత్రులున్నను, ఎంతకలిమి పెంపు ఉన్నను 'విధవ' యని లోకులచే పిలువబడును. అట్టి జన్మమేల? నా పుత్రుడుగూడ తండ్రివిహీనుడయ్యె. ఓ నాథా! నన్ను, నా కొడుకును అనాథలనుచేసి వెడలిపోతివి" అని పెక్కుతెఱంగుల విలపించెను.

శోకసాగరమున మునిగియున్న తార దీనాలాపముల విని సుగ్రీవుడు కన్నీరు గార్చుచు వగపుచెందుచు శ్రీరామునితోడ ఇట్లు విలపింపదొడగెను. "మహానుభావా! పరాక్రమశాలియైన నా అన్న మడియగా, వాలిపత్ని కడు విలపించుచుండ, పట్టణమెల్లను గొల్లున ఘోషించుచుండ, అంగదుడు దిక్కుమాలినవాడై వగచుచుండ నాకేల ఈ రాజ్యము, రాజ్యసుఖములు? చేజిక్కినప్పుడు నన్ను చంపక విడిచిపుచ్చి ఉదార స్వభావమును జూపిన మహాగుణవంతుడైన అన్నను నేను రాజ్యకాంక్షచే కామక్రోధములకు లోనై చంపించి పాతకము నొడిగట్టుకొంటిని. నేనొనర్చిన అపరాధమునకు వాలి నన్ను చంపక ప్రాణములతో విడిచిపెట్టెను. కాని పాపాత్ముడనైన నేను అతనిని చంపుటకే పూనుకొని తుదకు దుదముట్టించితిని. నావంటి మహాపాతకుడు ఈజగమున మరియొకడుండడు. అయినప్పటికిని వాలి నన్ను అంత్యకాలమున చేరబిలిచి రాజ్యము నొసంగెను. మరియు ఇంద్రప్రసాదమైన అపూర్వ మాహాత్మ్యము గల కాంచనమాలనుగూడ తన స్వహస్తములతో నిచ్చెను. అంతటి మహోత్తర గుణసంపన్నుని చంపించి కులమునకు చేటుదెచ్చితిని. నావంటి పాపాత్ముడు పుడమిలో నుండుటకు దగడు. రామా! నాకగ్నిప్రవేశమున కనుమతినిమ్ము." అని వాపోయెను. శ్రీరామచంద్రుడు కంట తడిపెట్టి, తార నూరడించుటకు స్వయముగా బయలుదేరి ఆమె దాపునకు వచ్చెను.

వాలి కళేబరముపైబడి ఘోరముగా విలపించుచున్న తారను అప్పుడు వానరశ్రేష్ఠులు లేవనెత్తగా తార తనకు ఎదురుగా ధనుర్బాణధరుడైయున్న శ్రీరాముని కన్నులారగాంచి ఆతడే రాముడని యెఱింగి, రాముని సమీపించి, "ఓ రాఘవా! నీ వజేయుడవు; జితేంద్రియుడవు; పరమధార్మికుడవు; కీర్తిగలవాడవు; మహాబలవంతుడవు. ఓ రామా! నీ వేబాణముచే వాలిని వధించితివో ఆ బాణముచే నన్నును గూల్చుము. నేనును నా ప్రియుని చేరెదను. నరశ్రేష్ఠా! ఆడుదాన నని నన్ను చంపుట కిష్టపడకున్నావా? అది పాపమని తలచుచున్నావా? రామా! ధర్మశాస్త్రములందు 'భార్య భర్తయొక్క ఆత్మయే కాని వేఱు కాదని' వచింపబడియున్నది. అదియుంగాక లోకమున పత్నీదానమునకు మించినదానము లేదు. కావున రాఘవా! నేను వాలి ఆత్మను పత్నిని కనుక నన్ను చంపుటవలన నీకు స్త్రీవధ పాతకము చుట్టుకొనదు. వెంటనే నన్ను వధించి పుణ్యము కట్టుకొనుము" అని వేడుకొనెను. అప్పుడు రాముడు తార నూరడించుచు, "వీరపత్నీ! నీ విటుల దుఃఖించుట తగదు. బ్రహ్మదేవుడు సర్వప్రాణి సృష్టికర్త. కాన జనులందఱు అతనియానతి చొప్పున కష్టసుఖముల ననుభవింతురు. విధివిలాసమును తప్పింప నెవరితరము? కావున ఏది ఏ వేళకు వచ్చునో దాని నా వేళకు అనుభవింపక తప్పదు. ఇక నీవు శోకముమాని అంగదునికి యువరాజ్యాభిషేకము జరుగును కావున సుఖము నొందుము." అని తారను శాంతపఱచెను.

అనంతరము రఘునందనుడు సుగ్రీవాదులను జూచి ఇట్లు చెప్పదొడంగెను. "మరణించిన వానినిగూర్చి అధికముగా దుఃఖించిన వానికి మనశ్శాంతి కలుగదు. ప్రస్తుతము చేయవలసిన కర్తవ్యమును గూర్చి యాలోచింపుము. దైవమునకు ఎట్టి కార్యముచేయ శక్యముగాదు. లోకములో నన్నిటికిని దైవమే సాధనము. సకలభూతములకు దైవమే కార్యాచరణుడు. కాబట్టి ఎవడును దేనికి కర్త గాడు. ఎవడును ఎవరిని ఆజ్ఞాపించుటకు అధికారి గాడు. లోకమునకు దైవమే దిక్కు. దైవము నశింపదు. దైవమునకు భేదము, వినాశము లేదు. మానవునికి ధర్మార్థ కామమోక్షము లనెడి చతుర్విధపురుషార్థములు వారివారి కర్మానుసారముగా జరుగుచుండుననియు, అవన్నియు దైవనిర్ణయములనియు జ్ఞానవంతుడైనవాడు తెలంపవలెను. దైవ నిర్ణయమునకు కారణముతో పనిలేదు. వానరాధిపుడు వాలి నాచే వధింపబడి తన కర్మము తగిన ఫలమునొంది, పాపమునుండి విడువడి స్వర్గము చేరెను. బలవత్తరమైన దైవవిధికి వాలిలోబడెను. కాన మీరు చింతమాని చేయవలసిన కార్యమును చేయుడు" అనిచెప్పెను.

అనంతరము తారుడు మొదలుగాగల వానరయోధులు ప్రత్యేకముగా పల్లకినొకదానిని తేగా సుగ్రీవాంగదులు వాలి కళేబరము నందుంచి మోయుటకేర్పడగా కొనిపోయి అచ్చట కేర్పాటుచేయబడిన చితిపైనుంచి దహన సంస్కారము గావించిరి. తరువాత యథావిధిగా వాలికి జలతర్పణాదులు, పిండప్రదానములు గావించి ప్రేతకర్మములన్నియు ముగించి అందఱు మరల శ్రీరామచంద్రుని కడకేతెంచిరి.

అప్పుడు వాయునందనుడు హనుమంతుడు శ్రీరాముని కిష్కింధకేతెంచి సుగ్రీవునికి పట్టాభిషేకము చేయుమని అర్థించెను. బుద్ధిమంతుడగు హనుమంతుని మాటలను రాముడు, "హనుమంతుడా! నీవుచెప్పిన చొప్పున నేను కిష్కింధకేతెంచుటకు వీలులేదు. నా తండ్రి నాకు అరణ్యవాసమును ఆజ్ఞాపించెను గాన నేను పురమునుగాని గ్రామమునుగాని ప్రవేశింపను. మీరందఱు వెంటనే కిష్కింధాపురముచొచ్చి సుగ్రీ

—[illegible] 11 వ పేజీలో


పండిత డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
Diamond 1898 1958 Jubilee
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్,
మదరాసు-17.

కొకర్ల కామాక్షయ్యగారి పక్షవాతనివారణి డిపో
మా "భువనేశ్వరి" గుళికలు (రిజిస్టర్డు) పక్షవాతం, దుర్వాతం, దవ్వు, తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగా కుదుర్చును. మా ఫొటో ట్రేడ్ మార్కుగల ఔషధమునుమాత్రమే వాడుము. వ్యాధి వివరములు తెలుపుడు — యింతకు మించినది ప్రపంచములో లేదు.
ఒక వారమునకు ఔషధము రూ. 7/- లు. ప్యాకింగుపోస్టేజి వేరు.
'ఆయుర్వేదకేసరి' - 'వైద్యవిశారద' 'కవిరాజ్' కొకర్ల వెంకటప్పయ్య
పక్షవాత స్పెషలిస్టు (రిజిస్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు - 222, కొక్కర్లవారివీధి - నెల్లూరు.

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిస్టర్డు)
పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును
డాక్టర్ పిల్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, [illegible] వీధి - మైలాపూరు - మదరాసు-4. ఫోన్ నెం. 71354 రు.
బ్రాంచి: 7, [illegible] తూర్పువీధి - [illegible].
అన్ని మందులషాపులలోను దొరకును

# వెనుకబడిన ఆత్మకూరుతాలూకాకొక ప్రాజెక్టు

## కావేరివాగు జలాశయానికి డాక్టరు గోపాలరెడ్డిగారిచే శంఖుస్థాపన

## ప్రజాభిమానాన్ని కోల్పోయినాసరే- పన్నులేసైనా ప్రజాక్షేమానికి ఖర్చుజేయకుంటే కర్తవ్యవిస్మరణ కాగలదని ఆర్థికమంత్రి

నెల్లూరు జిల్లాలో ఉదయగిరి-ఆత్మకూరు తాలూకాల పరిహద్దులో భోగ్గేరుకు ఉపనదిగా ప్రవహిస్తున్న కావేరువాగుపై గుండ్లమేడు సమీపంలో నిర్మింపబడనున్న జలాశయమునకు ఆర్థికమంత్రి డా॥ బెజవాడగోపాలరెడ్డిగారు, యీ నెల 9తేదీ ఉదయం శంఖుస్థాపన చేశారు.

నాటి కార్యక్రమానికి పార్లమెంటు సభ్యులు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ఛీఫ్ ఇంజనీరు శ్రీ యల్. వెంకటకృష్ణయ్యర్, ఇర్రిగేషన్ ఛీఫ్ ఇంజనీరు శ్రీ ఏ. ఆర్. వెంకట్రామన్, సూపరింటెండింగ్ ఇంజనీయర్ శ్రీ బషీర్‌వుద్దీన్‌అహ్మద్, నెల్లూరు ఎక్సిక్యూటివ్ ఇంజనీరు శ్రీ యస్.వి. చలపతిరావు, కాళహస్తి డివిజన్ ఎక్సిక్యూటివ్ ఇంజనీయర్ శ్రీ రాజారావు ప్రభృతి పి. డబ్లు. డి. అధికారులు, జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు, శ్రీ గంగవరపు తిరుపతినాయుడు వగైరా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. డా॥ గోపాలరెడ్డి సందర్శనార్థం, చుట్టుప్రక్క గ్రామాలనుండి ప్రజలు తీర్థయాత్రగా వచ్చారు.

### అధ్యక్షోపన్యాసము

శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు మాట్లాడుచూ, ఆత్మకూరు తాలూకాప్రజల అదృష్టవశాత్తు డాక్టర్ గోపాలరెడ్డిగారు వారి ప్రతినిధిగా వుంటున్నారనీ; థర్మల్ స్టేషన్, పెన్నబ్రిడ్జి, తుమ్మూరుపత్రి, రాళ్ళపాడు, నక్కలగండి, ఉందువగండి, ఉప్పుటేరువంటి అనేక ప్రజాహిత కార్యాలకు కారణభూతులై డా॥ గోపాలరెడ్డిగారు మద్రాసు ఆర్థిక మంత్రిగా, నెల్లూరు మండలానికి ఎంతో సేవచేశారనీ, వారి సేవలను మనం మరచిపోవుటకు వీల్లేదనీ, వారికి కృతజ్ఞత ప్రకటించడం మనవిద్యుక్తధర్మమనిఅన్నారు. ప్రజలు తమ బాధ్యతలను గుర్తించి ప్రభుత్వంతో సహకరించి అభ్యుదయంవైపు పురోగమించాలనీ, గ్రామాల్లో ఐక్యతను సాధించాలని విజ్ఞప్తిచేశారు.

### డా॥ గోపాలరెడ్డి ప్రసంగం

ఆర్థికమంత్రి డాక్టర్ గోపాలరెడ్డిగారు కావేరువాగు జలాశయమునకు శంఖుస్థాపన గావించిన పిమ్మట యీ క్రిందివిధంగా వుపన్యసించారు:

"రైతులు అన్నిటికంటే నీటిపారుదల సౌకర్యమునే ఎక్కువగా కోరుతుంటారు. ఇరిగేషన్, విద్యాభివృద్ధి విషయాల్లో నాకు అభిమానమెక్కువ. నేను నెల్లూరుజిల్లాలో దాదాపు అన్నితాలూకాలను పర్యటించాను. కాబట్టి, యీ జిల్లాప్రజల సౌభాగ్యం నా ధ్యేయంగా పెట్టుకున్నాను. ప్రజల ఆశలు పైకి వచ్చినవి. నా హృదయంలోనే సమీక్ష జరుగుతున్నది. ప్రజలుకోరినవి, సాధించినవి చేకూరిస్తే నాకే నిరుత్సాహం కలుగుతున్నది. ఈ జిల్లాలో జరుగవలసినది యింకా 99

డా॥ గోపాలరెడ్డిగారిలా యింకా యిలా అన్నారు.

ఇప్పుడిప్పుడే ఆత్మకూరు భాగ్యం జరుగుతున్నది. అప్పుడే భాగితం చదువలేదంటే లాభంలేదు. మన జిల్లాలోని వివిధస్కీములు అనతికాలంలో పసలీకృతం కావాలని ఆశిస్తున్నాను. సోమశిల, కావలి-కనుపూరు కాల్వల స్కీములు రాలేకపోయినందుకు, నా కృషిలో లోపంలేదు. ప్లానింగ్ కమిషన్ ఆమోదం లేనందువల్లనే కార్యరూపం ధరించలేదు.

"ఏనాటి కలో యీనాడు నిజం కాబో తున్నందుకు సంతోషం. ఈ స్కీము త్వరలో పూర్తయి, దీనిఫలితమును పొందాలని ఆశిస్తున్నాను. మీ ప్రతినిధిగా వస్తున్నకొని మూడేండ్లయినది. మీ ఎదుట నిలబడి కాలన్నీ సీటు యివ్వడానికి నాకు అవకాశం యిచ్చినందుకు నా కృతజ్ఞత తెలియజేస్తున్నాను.

"నేను పదేండ్లు-ఆంధ్రదేశంలో ఎవ్వరూ లేనివిధంగా, మంత్రిగా వుండడం, నా పూర్వజన్మ సుకృతం, ఇది నా సేవ, త్యాగం వల్లరాలేదు. ఎక్కడ ఎక్కువ పనులు జరుగుతున్నవో, అక్కడనే అసంతృప్తి వుంటున్నది. ఎవ్వరో ఒకరు నీలకంఠుడువుండి యీఅసంతృప్తిని గరళంవలె దిగమ్రింగవలసివుంది. పన్నుపన్నుల మంత్రి అన్నారు. పన్నులేయడం నాకు

—తరువ 10వ పేజీలో

## బ్రహ్మాండమైన ప్రాజెక్టులు

### బృహత్ ప్రయోజనాలు

గాదెలు నింపే పంటలకోసం పొలాలకు తగిన నీరు—గృహాలకు విద్యుచ్ఛక్తి.

చిన్నా, పెద్దా పరిశ్రమలు నడవడానికి విద్యుత్తు— అనేకానేక ప్రయోజనాలు సమకూర్చడానికి భారతదేశంలో బ్రహ్మాండమైన నదీలోయ ప్రాజెక్టులు నిర్మిస్తున్నారు.

భాక్రా-నంగల్, హీరాకుడ్, తుంగభద్ర, దామోదర లోయ, చంబల్, మయూరాక్షి మొ॥ ప్రాజెక్టులు నిర్మించడం ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని బ్రహ్మాండమైన కార్యక్రమం.

## ప్రణాళిక పురోగతి

సంపదలకూ, సర్వతోముఖాభివృద్ధికి-



## మైనింగు రిజిస్టర్లు

1956 మైనింగు రూల్సు ననుసరించి గనులలో నిర్వహించవలసిన రిజిస్టర్లు A నుండి J వరకు సెట్లుగాను - విడిగాను మావద్ద దొరుకును.

రాయల్టీ రిజిస్టర్లు మొదలగునవి, పేమెంటు ఆఫ్ వేజెస్ రిజిస్టర్లుగూడా మావద్ద వున్నవి.

జమీన్ రైతుప్రెస్, నెల్లూరు


## నెల్లూరు జిల్లా కోర్టులో

O. P. No. 146/57

శివారెడ్డి రమణారెడ్డి —పిటీషనరు.
శివారెడ్డి కాంతమ్మ —రెస్పాండెంటు.

పిటీషనరు - రెస్పాండెంటుగార్ల వివాహమును రద్దుపర్చు డిక్రీ ద్వారా రద్దుపర్చుమని పిటీషను దాఖలు చేసుకొని యున్నందున రెస్పాండెంటుకు గల ఆక్షేపణలు 26—3—58 తేదీన పగలు 11 గం॥కు పై కోర్టుకు హాజరై తెల్పుకోవలెను.

—కె. శ్రీనివాసమూర్తి - పి॥ అడ్వకేటు.

## అమలాపురం డి. ము. కోర్టులో

O. S. 321 of 54. E. P. 358 of 57.

మంతెన రామరాజాగారు —వాది.
ఆకాశం సూర్యారావు - Son of లక్ష్మన్న - కందికుప్ప ... —ప్రతివాది.

యీ డిక్రీబాకీక్రింద ప్రతివాది తా॥ కలుంకుర్రు గ్రామంతాలూకు జీ॥ పల్లం నెం 312 రు పూరా య 7—38 ట్లు భూమి జప్తి కాబడి 7—4—58 తేదిన వేలము వేయుదురు. వేలపు మరకులకు లోబడి పాడుకోవచ్చును.

—ఎ. వెంకట్రావ్ - వాదిఅడ్వకేటు.

## చేజర్ల పంచాయతీ కోర్టులో

సివిలు స్మాలు నెం. 17 / 1957 రు.

అమర్తలూరు గురునాథం —వాది.
వేముల వెంకటయ్య, చేజర్లమజరా - మడపల్లి —ప్రతివాది.

వాదిపేరటికి ప్రతివాది 2—10—54 తేదిన వ్రాయించియిచ్చిన ప్రాంసరీనోటుబాకీ రాబట్టుకొనుటకు వాది దావాచేసియున్నాడు. విచారణకు 26—3—58 తేది పగలు 12 గం॥కు వాయిదా వేసియున్నాడు. ఆక్షేపణలు వున్నయెడల తెలుపుకోవలయును.

—అమర్తలూరు గురునాథం - వాది.

## నంద్యాల డి॥ ము॥ కోర్టులో

O. S. 298 of 57. I. A. 882 of 57.

మంచికంటి వెంకటసుబ్బయ్య - నంద్యాల - నంద్యాల తాలూకా —వాది.

(1) పాలడుగు రామయ్య (2) ఆ. చిన్నరామయ్య (3) ఆ. కోటయ్య, అక్కచెర్వు, పొదిలి తాలూకా, నెల్లూరుజిల్లా —ప్రతివాద్లు.

అక్కచెర్వుగ్రామం, మంచికంటి వెంకటసుబ్బయ్యకావున ప్రతివాద్లు నగదు తీసుకొని దావాలోని A. B. ప్రోనోట్లును పొందియున్నారు. సదరు మంచికంటి వెంకటసుబ్బయ్య కుమారుడు మహానందిపేర వ్రాసియున్నందున దావా C. ప్రోనోటునుసహా వ్రాయించియున్నారు. సదరు పై 3 ప్రోనోట్లునున్న మంచికంటి వెంకటసుబ్బయ్య కుమారులకు సరియైన ప్రతిఫలములకు నంద్యాలలో ట్రాన్స్ఫరుపొంది సదరుప్రోనోట్ల అసలు, వడ్డీకలసి 1349—63 నయాపైసలు బాకీకి యీ దావాను వాది దాఖలుచేసియున్నారు. యీ దావాలో ప్రతివాద్లు ఆయిన మీరు 24—3—58 తేది పగలు 11 గం॥కు పై కోర్టుకు హాజరై ఆక్షేపణలున్నయెడల తెలుపుకోవలయును.

—దేశాయి రామరావు, వాదిఅడ్వకేటు.


# జమీన్ రైతు

హేవళంబి, ఫాల్గుణ బహుళ నవమి
23 ఫాల్గుణం 1879. (14—3—1958)


## శ్రీ ఢేబర్ కర్తవ్యం

ఆంధ్రలో కాంగ్రెస్ పరిస్థితులు ఆరోగ్యకరంగాలేవు. పార్టీలో స్పర్థలు పెరిగిపోయినవి. అధికారరంలోవున్న పార్టీపట్ల అసంతృప్తి, వ్యతిరేకత హెచ్చింది. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు కాంగ్రెస్ సభ్యులే ప్రభుత్వాన్ని ప్రతిపక్షాల వారికంటె ఎక్కువగా విమర్శిస్తున్నారు.

ఈ పరిస్థితులకు కారణమేమిటి? కారకులెవరు? అధికారంలో కాంగ్రెస్‌లోని ఒక వర్గం మాత్రమే వున్నది. ఇదివరలో అటుయిటుగా అధికారములో సమాన బలం కలిగి వున్న వ్యతిరేకవర్గం బయటవుండిపోయింది. అందరి సహకారాన్ని స్వీకరించి, పార్టీలో ఐక్యత నెలకొల్పి, ఒడిదుడుకులు లేకుండా ప్రభుత్వ రథాన్ని నడపవలసిన నాయకుడు శ్రీ సంజీవరెడ్డిగారు రాజకీయ చదరంగమాడుతూ, హైకమాండు సలహాలనుగూడా తిరస్కరించి, పార్టీలో వ్యతిరేకత పెంచుకొని, పరిస్థితులను యీ విధంగా విషమింపజేసుకున్నారు.

రాష్ట్రంలో యిన్ని వుపఎన్నికలు జరిగితే, ఒక్కదానిలోగూడా — 1955 లో అఖండ విజయంగాంచిన కాంగ్రెసు — గెలుపును పొందలేదు. ఈపరాజయాలలో కొందరు కాంగ్రెస్‌వాదుల ప్రవర్తనను గర్హించినా, అధికారపార్టీ వైఖరే, యీ పరిణామాలకు కారణమని చెప్పకతప్పదు. శాసనసభలో బడ్జెటుచర్చ సందర్భంలో ప్రభుత్వం కాంగ్రెస్ సభ్యుల నిశిత విమర్శకు గురయినది. తెలంగాణావారిలో ప్రభుత్వంపట్ల అవిశ్వాసం ప్రబలింది. ఆంధ్రరాజధానిలో సంజీవరెడ్డిగారిపట్ల సర్వత్ర వ్యతిరేకత కానవస్తున్నది. తెలంగాణావారిలో యీ అసంతృప్తి, అవిశ్వాసం రాష్ట్రశ్రేయస్సుకు తీరని ప్రతిబంధకం కాగలదు. సంజీవరెడ్డిగారిపట్ల వున్న వ్యతిరేకతను, కాంగ్రెస్ సభ్యులు, యీ రూపంలో ప్రదర్శించడం ప్రమాదకరం. ఇది వారి ధి వివ్యక్తి కే ముప్పుతెస్తుంది.

ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్ హైదరాబాదు వస్తున్నారని, కాంగ్రెస్‌పార్టీలో సామరస్యం సాధించుటకు ప్రయత్నిస్తారని తెలియడం సంతోషకరం. అసలు ఢేబరు, కాంగ్రెస్ అగ్రనాయకుల మెత్తదనము, అశ్రద్ధవల్లనే పరిస్థితులు యింతవరకు వచ్చినవి. నాయకుడుగా ఎన్నికైన సంజీవరెడ్డిగారిచేత మంత్రివర్గంలో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యంయిప్పించలేకపోయింది కాంగ్రెస్ హైకమాండు. కడకు భగవంతరావుగారిని రంగావర్గం అభ్యర్థి అని సంజీవరెడ్డి మధ్య వర్తి త్వానికి పెదవలేకపోయినారు అగ్రనాయకులు. పరిస్థితులను అదుపులో పెట్టవలసిన, కాంగ్రెస్‌లో ఐక్యతను నెలకొల్పవలసిన, అందరియెడల సమదృష్టిని ప్రదర్శించవలసిన హైకమాండునిరుపయోగంగా తయారు గావడమే యీ అవస్థలకు కారణమైంది.

ఆర్థికమంత్రి గోపాలరెడ్డిగారు కేంద్రమంత్రి మండలిలో చేరడం ఖాయమని తెలుస్తున్నది. ఈ సందర్భంలో ఆంధ్రమంత్రివర్గ

# శివారెడ్డి పద్యాలు

## పెల్లేటివారి పెళ్లి

పెల్లెటి గోపాలకృష్ణుని
పెళ్లి వివాహంపు గాధ పెరతావిను మా
వల్లైనమటుకు, వుదిరయోగ
పెల్లున, బోణాలుబట్ల పేలాదిప్రజల్!

ఆంధ్రమంత్రులొచ్చి యాసీనులయ్యారు
ముఖ్యమంత్రి తాను ముందుకొచ్చి
దీవెనిచ్చె, బార్లు దీరారు యధికార్లు
యనధికార్లు, జేను హాజరైతి.

అందచందముల్లా అమ్మాయి పైచెయ్యి
చాలవుంటు, చదువుసాములందు
పెళ్లికొడుకు శెట్టు బియ్యేస్సి గురవాడ్డి;
తగినజోడు, లేదు తగ్గవెంగ్ర.

ఎవరు పెళ్లికొడుకో! ఏయమ్మ పెళ్లికు
మార్తో! నిర్ణయింప మాకసాధ్య
మైంది. ఏమికథ! అబ్బబ్బ రేంసోకు
పెళ్లికొచ్చినోళ్లు, పేర్లువద్దు.

ఎట్ల మూదురంగ శెర్పాటుశేసిండో!
రమణీలాను యంకు రాదుమనకు,
చిత్రమైన స్వీటు! చెప్పాల్న వల్లేద?
పూర్తిటుసాలు దింటి పొగుదుచుంటి.

అంటికంటె ముఖ్యమాహార పార్టిబమ్మ
మనవిశేస్తె దాని మంచిపెద్ద
సచ్చుగాంగి సకల సబ్బండు లెదురుండి
పోయివస్త బహు బోకదేమి.

## డాక్టర్ గోపాలరెడ్డి

గోపాలరెడ్డి రేపో
మాపో మనయిండియాకు మంత్రౌతాడా?
నీపాటుగాల, రోజా
పేపరు జాదరమువేద పీడిస్తాడే!

ఆరితేరినోడు యాంధ్రమంత్రాంగంలో,
చదువుసాములున్న మధురమూర్తి
అస్తాదన్నిగతుల యాయయ్య బెజవాడ
హైకమెండుకద్దె నధివసింప.

అచ్చ తెల్లుగుబిడ్డ, అందుట్ల నెల్లూరు
పచ్చిపసుకు, రెడ్డిభాయి, డాక్టర్
గోపలయ్య ఢిల్లికొక్కటౌదన్న
సంగతెటిగి రొంతో పొంగిపోతి.

హైద్రబాదుకోతె యాదరించేవాడు,
సత్కరించెవాడు సాదమిచ్చి,
పనికి వున్నజాట్టి పంపిస్తె పంపీని,
మంత్రి బి. జి. రొంతిమంచివాడు.

ఆర్థికంగ దేశ మల్లాడిపోతుంది!
సాదుప్రశేసి రొట్లొ కడుటసెట్టు
ముక్కుమూసుకొని ముడివిడమడిశేస్తె
గోలశేస్తదేమి గోపలయ్య!

నేడు పాలనము నెలమాడువర్షాలు
కరిచె తెలుగుజాతి మురిసిపోద్ది
పాడిపంట, శేపు పరవాల రాగుంది
యెక్కువయ్య ఢిల్లి యెక్కుపెమ్సు.

పునర్నిర్మాణంగూడా పంథవమని అంటున్నారు. కాబట్టి కాంగ్రెస్ అధ్యక్షుడు ఢేబర్ గారు యీసారైనా వ్యతిరేకవర్గంలోని ప్రముఖులకు మంత్రివర్గంలో స్థానం కల్పించి, ఆంధ్రలో కాంగ్రెస్, ఐక్యతను కాపాడి, సత్ప్రతిష్ఠను నిలబెట్టవలసివున్నది. అట్లనే రాష్ట్ర కాంగ్రెస్‌లోగూడా వ్యతిరేక వర్గంవారికి తగిన ప్రాతినిధ్యం కల్పించడంగూడా అవసరం.

మొగ్గుతున్నారు నెల్లూరు పెంకెమునకు
ఘనతదెచ్చిన ప్రజంపు కునకలందు
ప్రథముడవు నీవు, నీకిస్తి ప్రార్థనమ్మ
వెలుగు గూర్చుంది గోపాల! తెలుసుకొనుము.

## మంత్రి ఏ. సి. రెడ్డి

ఎంతమందినమ్మను యీతోకవచ్చింది
ఎక్కుపెస్తొ, వహ్వ! ఏ. సి. రెడ్డి
మంతిరౌతెమంట మన యాంధ్రసామ్రాజ్య
ముంకు, రెడ్డిజాతి ముందుమిగిలె!

ధీమాగల మగమాపిర,
నీమముగలవ్యక్తి శౌర్యనిరధి, శత్రు
స్తోమభయంకరుడాతని
సామర్థ్యంబెన్న శేష్ణు జాలడుమనికా.

మంత్రిగోపలయ్య మార్చాళికొరంలా
ఢిల్లి పార్లమెంటుకెళ్లిపోతె
ఆలోచించిమాస్తె యాస్థానమునకే. సి.
తగినవాడు లగువుబిగువు దెలుసు.

ఈ పట్టలేనికార సప్పంగవుండండి
యింతవరకు, దాదుమిరకటదాక
పావకిడివక్తి చంరావ దూస్తాంగ
తెలుగుపాలనమ్ము తేజరిల్లు.

చాలకొజలాలరు జాటాను పేకల్లో
ఆంధ్రకీవుమంత్రి యవతవంచు
అమృతవాక్కు మంది ఆలాగజరిగింది
ఏమిబహుమతిస్త ఏ. సి. కవికి?

ఆంధ్ర కాంగిరెసుకు సధిజేక రొమవడింక?
ముందమాసిపోద్ది మున్నిపాల్టి!
ఏదుకొండలోడు వెంకన్న గతియేమి?
సన్యసాంచి ఏ. సి. సచివుడైతె!

## బెజవాడ రామచంద్రారెడ్డి

ఆతిదయాద్రహృదయు దారామచంద్రాడ్డి
ధర్మప్రభువు కలము దానమిస్తె
కత్తెకొళ్ళు రొమవరో కనిపెట్టిపంజేసి
నారు! పోతెపాని తేంసాల్తు.

## నెల్లూరున్యాసా!

పల్లెటూరివాణ్ణి పచ్చిరాదమ్మణ్ణి,
వోనమాలు వచ్చిరానివాణ్ణి
పండితున్నటన్న పాపానకోలేదు
కడుపుమంట శేది దారుణమ్మో!!

వాముష్టిలోనె తమకున
ధామాషిస్తాను పంచి తమరాకిస్తే,
కామిదా కత్తికట్టుకు
యీమాదిరి, శేదవాణ్ణి యిస్మాలయ్యా.


సంతృప్తిని సౌందర్యాన్ని రెంటినీ ఇవ్వగలరు



గుండాలవెంకటసుబ్బారెడ్డి అండ్‌సన్సు
నగల వర్తకులు
చిన్నబజారు — నెల్లూరు

## నెల్లూరులో శ్రీ సంజీవరెడ్డిగారి వద్దకు రైతుల రాయబారం

# భూసంస్కరణల విషయంలో వెనుకంజలేదు

## పశువులబీళ్ళు, తోటలను పరిమితినుండి మినహాయించడం సాధ్యపడదు

## పరిమితి, పరిహారం పెంచేవిషయం ఆలోచించగలం

### ముఖ్యమంత్రి ఉద్ఘాటన

నెల్లూరుజిల్లాలోని పెద్దరైతులు కొందరు, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి గారు నెల్లూరువచ్చిన సందర్భంలో, 6 తేది, భూ సంస్కరణలకు సంబంధించి ఒక నివేదిక సమర్పించారు. ముఖ్యమంత్రిగారు రాయబార వర్గంతో యీ సమస్యనుగూర్చి స్వేచ్ఛగా చర్చించారని, భూ సంస్కరణలకు సంబంధించి సంస్కరణలు తేవడంలోగాని, ప్రాథమిక సూత్రాల విషయంలోగాని వెనుకకుపోవడం జరుగదనీ; పశువులబీళ్లు, తోటలు గరిష్ఠ పరిమితినుండి మినహాయించడం సాధ్యపడదని సంజీవరెడ్డిగారు చెప్పినట్లు తెలుస్తున్నది. గరిష్ఠపరిమితి, పరిహారం విషయం కావలిస్తే, హైదరాబాదుకు వచ్చిన యెడల ఆలోచించగలమని ముఖ్యమంత్రిగారు చెప్పారట. తాము ప్రస్తుతం రూ. 5400 లు ఆదాయమొచ్చే భూమి పరిమితిగా నిర్ణయించామని, తమ సహచరులలోనే కొందరు దీనిని కోరుతున్నారని, ముఖ్యమంత్రిగారు వెల్లడించారట.

రాయబారవర్గంవారు సమర్పించిన నివేదికాంశాలను దిగువయిస్తున్నాము.

(1) భూమికి పరిమితి నిర్ణయించడంవల్ల రైతులలో వుత్సాహము నశించి, క్రమక్రమంగా అది దెబ్బతింటుంది.

(2) అధికోత్పత్తి సాధించాలంటే, యితర నిత్యజీవితావసర వస్తువులను సరఫరాచేసే పరిశ్రమలతో సమానంగా వ్యవసాయాన్ని కూడా చూడాలి.

(3) భూవసతిపై గరిష్ఠపరిమితి నిర్ణయించడంవల్ల గాక, ప్రభుత్వ స్వాధీనంలోవున్న సారవంతమైనభూములను పంచి సాగుకు తగు విధంగా సహాయపడి అధికోత్పత్తికి దోహదమివ్వడంద్వారా, సాంఘిక న్యాయం చేకూరగలదు.

(4) గరిష్ఠపరిమితికి మించివున్న భూమిని తీసుకునేప్పుడు, న్యాయమైన, తగిన పరిహారమివ్వడం ప్రజాప్రభుత్వముల ధర్మం.

(5) పరిహార రూపంలో వ్యయపరచబోయే కోట్లాది ధనాన్ని, ప్రభుత్వ స్వాధీనంలోవున్న భూములను పేదలకుపంచి, అవి సాగుయోగ్యమగుటకు ఖర్చుపెట్టడం వుచితంగా వుంటుంది. మన ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కేవలం కేంద్రీకృత వ్యవసాయమే గాక, విస్తృతంగా సాగడంకూడా అవసరం. భూమి బాహుళ్యతకంటె, అధిక నీటి సౌకర్యాలు ముఖ్యం.

(6) గరిష్ఠపరిమితి తప్పకపోతే ప్రణాళికాసంఘం సూచించిన పశువుల బీళ్లు, తోటలు, ఆధునిక యంత్రపరికరాలతో సమర్థవంతంగా జరిగే పెద్దకమతాలకు మినహాయింపు వుండవలెను.

పరిమితి నిర్ణయంలో కుటుంబంగాకుండా, వ్యక్తి లెక్కలోనికి తీసుకోబడవలెను.

వెలకు వెయ్యిరూపాయల వ్యవసాయాదాయం వచ్చేభూమిని ఒక్కొక్క వ్యక్తికి వదలవలెను. భర్త భూములనుండి, భార్య స్త్రీధనం భూములను మినహాయించవలెను.

ఎక్కువ వ్యయంతోనైనా సాగుయోగ్యమయ్యే అవకాశముండి ఒకవ్యక్తి స్వాధీనంలో వున్న భూములను అతనికే వుంచవలెను. దీనివల్ల అలాంటి భూములపై ఆ వ్యక్తి యింకా ఖర్చుపెట్టి, ఎక్కువభూమిని సాగుయోగ్యం చేసి, అధికోత్పత్తి గావించగలడు.

గరిష్ఠ పరిమితికి మించివున్న భూములను మూడు సంవత్సరములలోగా అమ్ముకునే అవకాశాన్ని ఆ రైతుకే యివ్వవలెను. అట్లాగాని ఎడల ప్రభుత్వం తయారుచేసే భూమిలేని పేదవారి జాబితాలో తన యిష్టం వచ్చినవారికి ఆ భూములు పంచుకునే అవకాశమైనా కల్పించవలెను.

హీనమైన పరిమితి నిర్ణయం, సమర్థనీయమైన వ్యవసాయాన్ని దుస్సాధ్యంచేయడం, వుత్పత్తి తగ్గిపోయేటట్లు చేయడంగాక మేధా సంపన్నులైన కృషికులను వేరే వృత్తులలోనికి తరుముతుంది.

(7) వ్యక్తిగత సాగుక్రిందవున్న భూములను, పంచడంకోరకు, చీల్చకూడదు. వైవాలోకూడా చీల్చరాదు. కమతాలు చక్కగా, సమర్థవంతంగా అధికోత్పత్తికి వుపయోగపడుతున్నప్పుడు, అలాంటివాటిని ముఖ్యంగా చీల్చకూడదు.

(8) వంశపారంపర్యంగా వచ్చే ఆస్తులను తీసుకొని పంచడంలో, న్యాయశాస్త్ర సంబంధమైన చిక్కులు ప్రాధాన్యత వహించగలవు.

(9) భూముల పంపక విధానంవల్ల అసంతృప్తి పెరగడం, అవినీతి పెచ్చరం, ప్రభుత్వం పక్షపాతవిధానాన్ని ప్రోత్సాహించడం జరుగుతుంది.

(10) కమతాల పరిమితులను తగ్గించి, ఆ రైతులను పేదస్థితిలో లేక మధ్యతరగతిలో దించివేయడంవల్ల, గ్రామాలలో కాంగ్రెసు ప్రభుత్వానికి బలంతగ్గి, ప్రతిపక్షాల బలం యినుమడిస్తుంది.

భూసంస్కరణల విషయంలో దూరదృష్టిని, తగినంత జాగ్రత్తను ప్రదర్శించవలసిందని; కాంగ్రెసుకు నమ్మరాని మిత్రులైన ఆందోళన చేసేవారికోరకు, న్యాయాన్ని పీక వద్దని రాయబారవర్గంవారు ముఖ్యమంత్రిని కోరారు.

రాయబార వర్గంలో భూస్వాములైన శ్రీయుతులు కూటటి కోదండరామరెడ్డి, దొడ్ల లక్ష్మీనరసారెడ్డి, ఆత్తివరపు వెంకట్రామరెడ్డి ప్రభృతులున్నారు. —మా. వి.

---

# శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో గాంధీజీ శిలావిగ్రహం

## ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారిచే ఆవిష్కరణ

## మల్టీపర్పస్‌భవనాలకు ప్రారంభోత్సవం: శ్రీ రామానాయుడుగారి చిత్రపటావిష్కరణ

ఈ నెల 9 తేది ఆర్థికమంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు, నెల్లూరు హాలీ కోస్నెల్ పాఠశాల శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో బహుళార్థసాధక విద్యార్థిభవనములకు ప్రారంభోత్సవం చేశారు. విద్యాలయ భవనంలో గాంధీజీ శిలావిగ్రహమును, జమీన్ రైతు పత్రిక మేనేజింగ్ ఎడిటరు శ్రీ నెల్లూరు వెంకట్రామానాయుడుగారి చిత్రపటమును ఆవిష్కరించారు. తర్వాత కస్తూరిదేవి విద్యాలయం వార్షికోత్సవమునకు అధ్యక్షత వహించారు.

రు. 1500/-ల ఖర్చుతో శ్రీ శ్రీ గడ్డం సుందరరామరెడ్డిగారు గాంధీజీ శిలావిగ్రహాన్ని చేయించి, కస్తూరిదేవివిద్యాలయానికి బహూకరించారు.

### స్వాగతం

కస్తూరిదేవి విద్యాలయ కమిటీ అధ్యక్షులు శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారు, డాక్టర్ గోపాలరెడ్డిగారికి స్వాగతమిస్తూ, యీ సంస్థపట్ల డా॥ గోపాలరెడ్డిగారి సంబంధమును, గోపాలరెడ్డిగారి ఆదరణలో యీ స్కూలు ఎట్లా దినదినాభివృద్ధి నొందినదీ వివరించారు. ఈ స్కూల్లో మల్టిపర్పస్‌కోర్సు పెట్టించి, రు. 60 వేల బిల్డింగు గ్రాంటు యిప్పించినందుకు కృతజ్ఞత ప్రకటించారు. శ్రీ రామానాయుడుగారి కృషివల్లనే యీ విద్యాలయ భవనాలు నెలకొనివున్నాయి.

### నివేదిక

తర్వాత కస్తూరిదేవి విద్యాలయం హెడ్ మిస్ట్రెస్ శ్రీమతి హేమలతగారు స్కూలు అభివృద్ధిని గురించి ఒక నివేదిక చదివారు. ఈ సంవత్సరం 65 మంది విద్యార్థినులు స్కూల్ ఫైనల్ పరీక్షకు పంపబడుతున్నారన్నారు. ఈ విద్యాలయానికి శ్రీ రామానాయుడుగారు

—తరువాత 8 వ పేజీలో

అన్నిరకాల పుస్తకాలు, పత్రికలకు
జనతా బుక్ స్టాల్
బస్టాండ్
గూడూరు - నెల్లూరు

పిఠాపురం శర్మగారి
తేలుమందు (రిజిష్టర్డు)
15 నిమిషములలో గుణము -
24 డోసుల సీసా రు. 1-50. ఖర్చులు వేరు.
తేలుమందుడిపో - తణుకు.
పశ్చిమగోదావరిజిల్లా.

నెల్లూరులో ఉత్తమ తరగతి కాఫీ భోజన
వసతి గృహము
హోటెల్ గోకుల బృందావన్
బృందావనము * నెల్లూరు
ఆధునిక సౌకర్యాలతో గదులు - కారులు నిలుపుటకు
చోటు - వెన్నెలవిందులకు మిద్దెపైతోట
మా ప్రత్యేకత ఒక్కసారి దర్శించండి.

# నెల్లూరు గుబ్బళ్ళు

విమర్శకుడు

## వర్ణాంతర వివాహం

[illegible]

## మరొక సంతోష వార్త

[illegible]

## కౌన్సిల్ పట్టభద్రుల స్థానము: శ్రీనివాసులురెడ్డిగారి విరమణ

[illegible]

## గంగవరం రైటింగు: ఒక హరిజనుని మరణం

[illegible]

కేసు. 12 తేది ...... రైటింగు జరిగిందని, ...... పోలీసు ...... తెలుస్తున్నది.

జెట్టి చంద్రశేఖరరెడ్డి, ...... రెడ్డి వర్గాలమధ్య చాలాకాలంగా ద్వేషం ...... ప్రస్తుతం ...... జరుగుతున్నది.



2 తేది దివంగతులైన
నెల్లూరు న్యాయవాద ప్రముఖులు
దివ్వకుల మాలెకొండయ్య

## కోవూరులో పశుల కాపరి హత్య

[illegible]

## స్త్రీల హత్యాకేసుల్లో ముద్దాయిల అరెస్టు

[illegible]

దని ...... ఈ సందర్భంలో ...... తెలుస్తున్నది.

## జిల్లా పంచాయితీల సంఘం

[illegible]

## కలరా - మశూచి

8 తేదితో అంతమైనవారంలో జిల్లాలో 31 మందికి కలరా తగిలి, అందులో 5 మంది మరణించినట్లు — ప్రారంభమునుండి మొత్తం 191 మందికి తగిలి, 34 మంది చని పోయినట్లు అధికార సమాచారము.

మశూచి, 8 తేదితో అంతమైన వారంలో జిల్లాలో, మొత్తం 40 మందికి సోకి, 4 గురు మరణించారట.

[illegible]

## వ్యవసాయ ప్రదర్శనం: బహుమతి ప్రదానం

[illegible]

యుక్తున్నారు.

బహుమతుల వివరం

[illegible]

## రివిన్యూ ఉద్యోగుల ఆటల పోటీలు

[illegible]

## రామకృష్ణ, వివేకానందుల జన్మదినోత్సవములు

[illegible]

## రంగమహల్ ప్రారంభోత్సవము

# ఆంధ్ర మద్రాసులలో ఇంత సుందరమైన హాలులేదు

### మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి ఉద్ఘాటన

### 'రంగ్ రంగ్'గా వున్నదని ముఖ్యమంత్రి

నెల్లూరులో అధునికమైన, అందమైన, సౌకర్యవంతమైన పెద్ద చిత్రప్రదర్శనశా లను నిర్మించిన 'శేషమహల్' అధిపతు ...... గారి ...... 'రంగమహల్' నిర్మాణాన్ని ప్రోత్సహించిందని వెలిబు చ్చారు.

[illegible]

రంగమహల్ అధిపతుల పక్షంగా శ్రీ వి. సి. ...... రెడ్డిగారు ...... అహ్వానితులకు స్వాగతమిస్తూ, ......

...... సినిమాలు ...... మంత్రిగారు వెలిబుచ్చారు. సినిమా ప్రేక్షకుల ......


సింహపురి లలితకళా సమితి - నెల్లూరు

**21-3-58** తేది శుక్రవారం సా॥ **6** గం॥కు

నెల్లూరు టౌనుహాల్లో ★ భరతనాట్యము



కుమారి చంద్రవదన అండ్ పార్టీ - మద్రాసు

టిక్కెట్లు:- రూ. **5; 3; 2; 1.**


## బుచ్చి దేవాలయం

బుచ్చి కోదండరామస్వామి దేవాల యానికి సంబంధించి జరిగిన పిర్యాదులపై ...... 'జమీన్ రైతు' లో ప్రకటించబడిన వార్తను, దేవాలయ ధర్మ కర్త ...... రెడ్డిగారు ...... పోయినారు. ......

[illegible]

## హైదరాబాదు లేఖ

(మా ప్రత్యేక విలేకరి)

[illegible]

## ఇదీ లోకవృత్తం

[illegible]

## గోపాలరెడ్డిగారికి కేంద్ర మంత్రిత్వం

(మా ప్రత్యేక విలేకరి)

[illegible]

## వి. సి. మంత్రిత్వం

[illegible]

## జైహింద్-ట్రావెల్

**15-4-58 నెల్లూరునుండి బయలుదేరును.**

55 రో. కాశీ - బదరీ - కాశ్మీరుయాత్రలు స్పెషల్ టూరిస్టు క్యారేజీలో యాత్ర జరుపబడును. ఇందులో ప్రత్యేకరూములు బండిలోనే వంట, పరుండుటకు సౌకర్యములు, క్యారేజీలోనే వడ్డించుటతో సదుపాయములు కలవు.

3-వ క్లాసు టిక్కెట్టు 1-కి రెండుపూటల భోజనంతోటి కాశీ - బదరీలకు రు. 350 కాశ్మీరుకు విమానంద్వారా అదనం రు. 100

పూర్తివివరములకు:-

జైహింద్ - ట్రావెల్,

అగ్నిసైజర్సు :: విశాలాంధ్రహోటల్ (వి. ఆర్. కాలేజి ఎదుట) - నెల్లూరు

బ్రాంచి : జంగం సుబ్బరామయ్య, (చిన్నబజారు - మందాలవ్యాపారం) నెల్లూరు

టి. సదాశివయ్య, (రమణవిలాస్ ప్రక్కన) ట్రంకురోడ్డు- నెల్లూరు


### కావలి డి॥ ము॥ కోర్టులో

S. C. S. 792 of 56. E. P. 243 of 57

యేటూరు బసిరెడ్డి ... —వాది.

(1) పైడా చిన్నపిల్లవగైరాలు—ప్రతివాదులు.

యీ క్రింద వుదహరించిన షెడ్యూలు దాఖలా ప్రతివాదుల తా॥ స్థిరాస్తిని వాది వేలము కోరినందున 7-4-58 తేదిన పై కోర్టు వద్ద బహిరంగముగా వేలము వేయబడును.

షెడ్యూలు:- కావలి తా॥ ముంగమూరు గ్రామంలో ప్రతివాదుల తా॥ ఆస్థి నె 13 రు పట్టా యినాం సర్వే నె. 436 రు మాగాణి యె 2-79 ట్లలో యె 0-90 ట్లకు హద్దులు:- [తూ] పారుదల కాల్వ [ద] ఆత్మకూరు సుబ్బరామయ్యభూమి [వు] రాయి సుబ్బయ్య భూమి. యీ హద్దులలోని యె 0-90 ట్లు. సర్కారుపాట రూ. 1200/- లు.

—వి. రామకృష్ణరాజు - వాదిఅడ్వకేటు.

### కనిగిరి డి॥ ము॥ కోర్టులో

తెనాలి స్మాల్ నె. 560 / 1956 రు.

E. P. 208 of 1957. E. A. 596 of 1957.

డి. వి. సుబ్బరావు ... —వాది.

బచ్చలి వెంకటసుబ్బయ్య (పురప్) మునెయ్య } —ప్రతివాది.

ప్రతివాదికి:- వాది యీ నెంబరున జప్తి కాబడిన నీ తాలూకు స్థిరాస్తికి వేలము కాగితములు దాఖలుచేసి పాటల పిటిషను కూడా పెట్టినందున సేల్ నోటీసుకు Bid Notice కు 2-4-58 తేదికి వాయిదా వేసినారు. యిందు విషయమై నీకు ఆక్షేపణలున్నయెడల పగలు 10 గం॥కు పై కోర్టుకుహాజరై తెల్పుకునేది.

—తుర్లపాటి పెద్దరంగయ్య - వాదిప్లీడరు.

### కావలి డి॥ ము॥ కోర్టులో

Kanigiri O. S. 220/54. E. P. 184/57.

పద్మనాభుని నరసింహం ... —వాది.

పలగొర్ల ఆదయ్య ... —ప్రతివాది.

యీ నెంబరున ఇందుక్రింద వివరించిన ప్రతివాది తా॥ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారు 7-4-58 తేదిన వేలం వేయుదురు.

షెడ్యూలు:- కందుకూరు తా॥ వీరేపల్లి గ్రామంలో నె 212 రు పట్టా కోరు మెట్ట సర్వే నె 40/1-సి రు యె 1-96 ట్లు పవరిణ ప్రకారము యె 2-0 ట్లు, శిస్తు రూ. 1-15-0 లు గల భూమి. సర్కారుపాట రూ. 5000/- లు.

—వి. వి. శేషగిరిరావు - వాదిఅడ్వకేట్.

# పల్లెలు

### కనిగిరి నీటికొరత

త్రాగునీటికొరత మాగ్రామాన్ని తాత్కాలికంగా వేధిస్తున్నది. ఎండాకాలం మాబాధలు చెప్పతీరంగాదు. ఇప్పటికే ఎండలు ముదిరి నందున దొరువులోనీరు మట్టగించింది. ఇవి కూడా అయిపోతే యిక ప్రజల గోడుకు మేరవుండదు. పాలేరునుండి కంపులద్వారా నీరు సరఫరాచేసే పథకం చిన్నప్పటినుండి ఆలోచనలోవుంది; కాని అమలు జరుగలేదు. ఇది కార్యరూపం ధరిస్తే శాశ్వతంగా వుపకారం జరుగుతుంది. దీనికయ్యే 8 లక్షలను పంచాయితీకి అప్పుగా యివ్వగలనన్నది ప్రభుత్వం. కాని అన్నివిధాల వెనుకబడి, దుస్థితిలో వున్న యీ ప్రాంతంలో, అప్పుతీర్చేస్థితి పంచాయితీ కుంటుందా? ప్రభుత్వం యీ మొత్తాన్ని వుచితంగాయిచ్చి, మాకు మంచి నీటిభిక్ష పెట్టవలసిందిగా ప్రార్థిస్తున్నాము. మాయీ నీటి కరువునుగూర్చి రివిన్యూమంత్రికి, ఆర్థికమంత్రికికూడా వివరించాము. పంచాయితీ సభ్యులు తమలోని విభేదాలుమాని ముఖ్యమైన యిలాంటి విషయాల్లో శ్రద్ధ చూపవలసిందిగా కోరుతున్నాను.

—ఎస్. ఏ. రవూఫ్.

* * *

### సంతదాసుపల్లె చెరువు

గత 6 తేది శ్యామసీడితమైన మా గ్రామంలో, ప్రభుత్వంచే నిర్మించనున్న చెరువుకు గూడూరు అసిస్టెంటు యింజనీరు శ్రీ మహమ్మద్ కాశింఆలీ గారిచే శంకుస్థాపనోత్సవం జరుపబడింది. గ్రామస్తులు ఆనందోత్సాహాలతో యీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాశింఆలీ గారు, యీ చెరువు నిర్మాణంలో గ్రామస్తుల వ్యక్తి ప్రదర్శించి, పూర్తిచేసుకోవలసిందిగా విజ్ఞప్తిచేశారు. మాకు చెరువును ప్రసాదించిన ఆంధ్రప్రభుత్వానికి మా కృతజ్ఞత.

—ఆవుల చెంచయ్య.

### కావలి డి॥ ము॥ కోర్టులో

అసలు నె. 337 / 1956 రు.

అశ్వర్థ నారాయణ ట్రేడింగ్ కంపెనీ—వాది.

కాను నరసయ్యనాయుడు —ప్రతివాది.

యీక్రింద వివరించిన ప్రతివాది తా॥ ఆస్థి 31-3-58 తేదిన పై నెంబరు అములులో పై కోర్టులో యేలము జరుగును.

షెడ్యూలు:- కావలి గ్రామంలో బిట్ II లో నె 338 రు పట్టా సర్వే నె 1958 రు యె 4-44 సెంట్లలో, 103 అంకణములకు హద్దులు:- [తూ] కోట పున్నయ్య, పాలపర్తి శ్రీరామయ్యగార్ల ప్రహారీగోడ [ద] ఉప్పలపాటి రాధాకృష్ణమూర్తిగారి ప్రహారీగోడ [ప] రోడ్డు [వు] M. వెంకటనారాయణయ్యగారి ప్రహారీగోడ. సర్కారుపాట రు. 3000/- లు.

—యం. రామస్వామిఅయ్యర్—వాదివకీలు.

### నెల్లూరు సబ్ కోర్టులో

O. S. No. 66 of 47 (విజయవాడ సబ్ కోర్టు)

E. P. No. 5 of 58

ఒక్కేటి శ్రీనివాసమూర్తి —వాది.

(1) చెరుకుమూడి నారాయణ శివరావు వగైరాలు }—ప్రతివాదులు

ప్రకటన:- యీ నెంబరున 1-వ ప్రతివాది తాలూకు స్థిరాస్తి అనగా నెల్లూరు టవును మూలపేట 21-వ వార్డులో డోర్ 149 రు గల యిల్లు & ఖాళీస్థలము (4½ అంకణములు గల మిద్దెయిల్లున్నూ, దానిముందుగల 4½ అంకణములు గల పెంకుటిల్లున్నూ, ఇందుకు సంబంధించిన ఖాళీస్థలము షుమారు 9 అంకణము లున్నూ 1-4-58 తేదిన నెల్లూరు జిల్లాకోర్టు ఆవరణములో వేలము వేయబడును.

సర్కారుపాట రూ. 1500/- లు.

—జి. సంజీవరావు, డిక్రిహోల్డరు ప్లీడరు.

### కావలి వార్షికోత్సవం

కళాశాల విద్యార్థి యూనియన్ వార్షికోత్సవం గత 27 తేది జయప్రదంగా జరిగింది. యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఏ. ఆదిశేషయ్యగారు అధ్యక్షత వహించారు. యూనియన్ గౌరవాధ్యక్షుడు శ్రీ యం. మాధవరావుగారు అతిథులను ప్రేక్షకులకు పరిచయం చేశారు. డాక్టరు రామచంద్రారెడ్డి గారు మాట్లాడుతూ, "నేను - నాది" స్థానంలో "మనము-మనది" మాటలువచ్చి, స్వార్థానికి ఏ మాత్రం చోటివ్వకుండా దేశాభివృద్ధికి విద్యార్థులు పాటుపడవలసిందిగా హితబోధ చేశారు. తరువాత యూనియన్ కార్యదర్శి శ్రీ యస్. టి. ప్రభాకరరావు యూనియన్ కార్యకలాపాలను సమీక్షించారు. పిమ్మట విచిత్రవేషధారణలు పోటీలు జరిగాయి. తర్వాత వివిధపోటీలలో గెలుపొందినవారికి డాక్టరు రామచంద్రారెడ్డి గారి పత్నిమణి బహుమతులు పంచారు.

—సి. వి.

### కస్తూరిదేవి విద్యాలయం

(5-వ పేజీతరువ)

మిత్రుడుగా, బోధకుడుగా, మార్గదర్శకుడుగా వుండి సేవచేశారన్నారు. సంస్థపట్ల డాక్టర్ గోపాలరెడ్డిగారి ఆసక్తి, ఆదరణను ప్రశంసించారు. బహుళార్థ సాధక విద్యాపథకంక్రింద విద్యాలయం పొందిన గ్రాంటులను వివరించారు. శ్రీమతి రేబాల సుభాతమ్మగారు స్కూలు హాస్టలుకు రు. 30000/-లు విరాళమిచ్చుటకు వాగ్దానం చేసిందని వెల్లడించారు.

#### డాక్టర్ గోపాలరెడ్డి

పిమ్మట డాక్టర్ గోపాలరెడ్డిగారు ప్రసంగిస్తూ, యీ పాఠశాల అనుకున్నరీతిగా దినదిన ప్రవర్ధమాన మాతున్నందుకు సంతోషం ప్రకటించారు. కనికరశాల కాలేదని ఆనేవారు లేకపోలేదని, దానికిగూడ తరుణం రావచ్చుననీ జెప్పారు. ఈ పాఠశాలలో అనేకమంది విద్యార్థినులు వుత్తీర్ణులై, కొందరు గృహిణులుగా, మరికొందరు వృత్తులలో ప్రవేశించివుండడం ముదావహమన్నారు. పూర్వ వాసనలు మారిపోతున్నవనీ, సోదరీమణులు బాగా విద్య నభ్యసించి వివిధ వృత్తులలో ప్రవేశించాలని కోరుతూ, కేవలం స్త్రీలు కొన్ని వృత్తులకే పరిమితమవ్వాలనేదేమీ లేదన్నారు. స్త్రీవిద్య అభివృద్ధి అవుతున్నదని చెప్తూ, ప్రతిజిల్లాలో ఒక స్త్రీల కళాశాల వుండడం అవసరమన్నారు.

#### మల్టిపర్పస్ కోర్సు భవనాల ప్రారంభోత్సవం

శ్రీ కస్తూరిదేవి విద్యాలయం పైభాగంలో నిర్మించిన బహుళార్థసాధక విద్యాబోధక భవనాల ప్లానులు మూడింటికీ డా॥ గోపాలరెడ్డిగారు ప్రారంభోత్సవం చేస్తూ, కస్తూరిదేవి విద్యాలయం బహుళార్థసాధక విద్యాబోధనాలయం గావడం ప్రయోజనకారి అనీ, యస్. ఇ. యస్ ప్లానులకు వున్నంతటిమేరకు మల్టిపర్పస్ కోర్సుకువుండవనీ, యీ కోర్సు ప్రవేశ పెట్టడానికి కీ॥ శే॥ మౌలానా ఆజాద్ కారణభూతులనీ, వారి గణనీయసేవలు చిరస్మరణీయములనీ, వారిమరణానికి విచారిస్తూ వారికి మన మౌన నమస్కారం అర్పించవలసి వుందనీ చెప్పారు. ఈ భవనాల నిర్మాణంలో ఆయాచిత సాంకేతిక సహకార మొసగిన ఇంజనీరు శ్రీ తిక్కవరపు కోదండరామిరెడ్డిగారి సేవలను ప్రశంసించారు. ఏ హైస్కూల్లోను యిటువంటి సుందరమైన హాల్సుమరెక్కడా చూడలేదని శ్రీ గోపాలరెడ్డిగారన్నారు.

#### గాంధీ శిలావిగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

తర్వాత విద్యాలయ భవనంలోనే గాంధీ మహాత్ముని శిలావిగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం గావిస్తూ, యీపాఠశాలలో మహాత్మా గాంధీగారి శిలావిగ్రహ ప్రతిష్ఠాపన జరగడం సముచితంగా వుందన్నారు. సీతారాములవలె, కస్తూరిబా, మహాత్మాగాంధీ మనస్మరణకు వస్తారన్నారు. గత పదేండ్లుగా విద్య, నీటివసతులు వగైరా వివిధ రంగాలలో సాగిన మన అభివృద్ధికి, వికాసానికి గాంధీజీయే కారకులన్నారు. నిర్వీర్యమైన, నిస్సారమైన దేశంలో ఒక ప్రతాపాన్ని కలిగించి, సత్య అహింసలద్వారా స్వరాజ్యాన్ని సాధించడం ప్రపంచ చరిత్రలో అపూర్వమైన విషయమనీ, గాంధీజీ రాజకీయ నాయకుడేగాదనీ, ఆయన అవతార పురుషుడనీ, వారి శిలావిగ్రహం యిక్కడ ఆవిష్కరణ జరగడం సముచితమైన విషయమన్నారు. ఈ శిలావిగ్రహం కేవలం లాంఛనప్రాయం గాకుండా, విద్యార్థినులలో దేశభక్తిని, దేశసేవను వుత్తేజపరిచేదిగా వుండాలని కోరారు.

#### శ్రీ రామానాయుడుగారి చిత్రపటావిష్కరణం

విద్యాలయ భవనంలో శ్రీ నెల్లూరు వెంకట్రామానాయుడుగారి చిత్రపటమును డాక్టర్ గోపాలరెడ్డి ఆవిష్కరిస్తూ, నాయుడుగారి అస్వస్థతకు విచారం ప్రకటించారు. రామానాయుడుగారు తెలుగు జర్నలిజంలో ప్రత్యేకవ్యక్తి (distinguished personality) అనీ, 1937 ఎన్నికల కాలంలో ఒక క్రొత్తశైలిని నిర్మించారన్నారు. తెలుగు జర్నలిజానికి నూత్నశక్తిని తెచ్చారనీ, వారి సామెతలు, వ్యంగ్యరచన ఈనాటి జర్నలిజానికి మార్గదర్శకమైన వన్నారు. కస్తూరిదేవి విద్యాలయానికి, రామాయణంలో ఆంజనేయులవలెనే, అప్రతిహతమైన సేవను చేశారన్నారు. అనేక అపనిందలను సహించి, అవి ఆశీర్వాదాలుగా రుజువుపరచుకొంటూ, నాయుడుగారు సేవ చేశారన్నారు. శ్రీ రామానాయుడిగారికి యీ స్థలాలు ఎంతో ఋణపడి వుందన్నారు. వారి చిత్రం సాంకేతికచిహ్నంగా ఇక్కడ నెలకొల్పబడడం ఆనందదాయకమైన విషయమన్నారు. శ్రీ రామానాయుడుగారు ఆరోగ్యంపొంది, యింకా దేశానికి వుపకరించాలని కోరుతున్నానన్నారు.

శ్రీమతి సుబ్బులక్ష్మి ఛాయాచిత్రాన్ని యీ స్థలాలలో నెలకొల్పాలనీ, హాస్టలు విషయంలో విశేష సహాయంచేసిన శ్రీమతి సుభాతమ్మ గారిని స్మరించాలనీ కోరారు.

విద్యాలయకమిటీ తరఫున శ్రీ మేనకూరు ఆదిశేషారెడ్డిగారు వందనసమర్పణం చేశారు.

శ్రీమతి సి. సుభద్రమ్మగారు బాలికలకు బహుమతులను పంచారు.

తర్వాత స్థలాలు బాలికలచే, సంగీత, నాటక, నాట్య వినోదప్రదర్శనములు గావింపబడినవి.

—మా. వి.




## * ప్రపంచ రాజకీయాల్లోని మాయదారివ్యవహారం
## * తిమ్మారెడ్డిగారికి మంచి ఆలోచనకలిగింది

అరేబియానుంచి రోజూ వచ్చేవృత్తాంతం వింటూవుంటే ప్రపంచ రాజకీయాలలోని మాయదారి వ్యవహారం బట్టబయలవుతున్నది. స్వేచ్ఛకు, అరేబియాలోని రాజులకూ చాలా దూరం. ఐనా, స్వేచ్ఛను కామించే అమెరికా వారినే దగ్గరకు తీస్తుంది. ఈజిప్టు — సిరియా దేశాలు ఏకమై, నజర్ పక్షంతప్ప మిగిలిన పక్షాలన్నిటినీ రద్దుచేసినవి. కమ్యూనిస్టుపార్టీ నామరూపాలేక్కుడా కన్పించరాదని శాసించినవి. అంతట ఆ దేశాలకుచెందిన క. పార్టీ నాయకులు గజరాజు వైకుంఠపురీ నివాసుడైన విష్ణుమూర్తిని ప్రార్థించినట్లుగా కాపాడ దప్పెనని మాస్కోపురీ నివాసులకు మొర్రపెట్టి తరుణోపాయం చూపమన్నారు. కాని గజరాజు అదృష్టం వీరికి కలగలేదు. చక్రి గజేంద్రుని వైరిని సంహరించి భక్తునికి మోక్షమిప్పించినాడు. కాని క్రుశ్చేవ్ భక్తుల సంహారానికే అంగీకరించి, భక్తుల నణచినవారికే ఆశీర్వదించాడు.

దీని తాత్పర్యం? నిజానికి తగాదా తత్త్వాల మధ్య వున్నదా లేక దుష్టులమధ్య వున్నదా? ఒకదేశం తన ప్రాబల్యంకోసం ప్రపంచ రాజకీయాలలో దిగడమే దుర్మార్గం. అందువల్ల, అట్టిదేశాల నాయకులు ఎంతటి గొప్ప తత్త్వాలను ప్రవచించినా వారివిధినిబట్టి వారు దుష్టులే కాగలరు. దుష్టులదుర్నీతి ఎట్టిదనగా; 'నా వైరికి వైరి నా నేస్తం.' అరేబియాలో ఉల్లేఖింపబడుతూ వుండేరాజకీయ విధానం యిట్టిదే.

విభిన్న తత్త్వాలకు వైరుధ్యం కొంతలేకపోలేదు. కాని అసలైన వైరుధ్యం దేశాల మధ్య వున్నది. ఏతత్త్వంవున్నా, దేశాలు దేశాలుగా వున్నంతవరకు యిప్పటి జగడములు తప్పవు.

లోగడ, క్రీ॥ శే॥ జార్జిబెర్నార్డ్‌షా అమెరికన్లతో ముఖాముఖిన యిట్లనెను. 'దైవం అమెరికాను కరుణించి రష్యాలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని పుట్టించాడు. ఆ దేశం ఆ విధంగా వున్నంతకాలం మీకేమీ భయం లేదు. మీరు ఆందోళన చెందవలసిందల్లా చైనా భవిష్యత్తును గురించి. ప్రస్తుతం చైనాలో వున్న కమ్యూనిజం బీజం పృథువై చైనా అంతటా వ్యాపించి, చైనా-రష్యాలు రెండూ కమ్యూనిస్టు దేశాలైపోగలవని నేను హృదయపూర్వకముగా ఆశిస్తున్నాను. అప్పుడు ప్రతి అమెరికా పౌరుడు హాయిగా తన అత్తిచెట్టు క్రింద, ద్రాక్షారామంలో కూర్చొని నిశ్చింతగా వుండగలడు. అమెరికా కమ్యూనిజం మీకు రుచించకపోతే, ఇతరదేశాలు కమ్యూనిజమును అవలంబించినందువల్ల మీకు కలిగే లాభాలను గురించైనా మీరు జాగ్రత్తగా ఆలోచించుకోండి. అమెరికా కాపిటలిస్టుగా వుంటూ, జపాను కాపిటలిస్టుగా వుంటూ, రష్యా కాపిటలిస్టుగా వుంటూ, చైనా కాపిటలిస్టుగా వుంటూవుంటే ఏమవుతుందో ఒక్కసారి ఆలోచించండి. అటువంటి దృశ్యాన్ని ఊహిస్తే మీకు కంపరం కలగదా?'

షా ఎంతటిద్రష్టయైనదీ, ఆయన పలికిన పలుకులు అక్షరాలా నిజమైన చారిత్రక పరిణామమే రుజువుచేస్తున్నది. కాని, ఆయన పలుకులలో అర్ధసత్యమే వుండెను.

రష్యాకూడా పరిపూర్ణమైన కాపిటలిస్టు రాజ్యంగావుండా, కమ్యూనిస్టురాజ్యం కావడంలో, తనతో తన పద్ధతిలో పోటీపడే శక్తి లోకంలో లేకుండాపోయింది. అందువల్లనే పశ్చిమయూరప్ అమెరికా పలుకుబడికి లోనైనది. అక్కడ తనను మింగేశక్తిని చివరకు రష్యా సాయంతోనే సంహరించింది. రష్యాసేనలు తూర్పు యూరప్‌లోకి నాజీ సేనలు నిష్క్రమించిన వెనుక రాకుండావుంటే ఆ ప్రాంతంకూడా అమెరికా పలుకుబడిలోకి వచ్చేదే. ఆ విధంగా కాకపోవడం యూరప్ సమస్య ఒకటి ప్రపంచ రాజకీయాలలో ఉత్పన్నం గావడానికి కారణమైనది.

రష్యా కాపిటలిస్టు రాజ్యమైవుంటే, జర్మనీ-రష్యాలు కలిసి యూరపును అధీనం చేసుకుని, పిమ్మట వాటిలో ఒకటి అమెరికా పక్షం వహించివుండవచ్చును. ఆ రెంటిమధ్య మొగ్గును అటో, ఇటో వేయుడానికి అమెరికా ఉపకరించేది. ఎంతైనా అమెరికా కింతటి పెత్తనం లోకంలో అప్పుడు చేకూరేదిగాదు.

ఐనప్పటికీ, 'రష్యా - చైనాలు కమ్యూనిస్టు రాజ్యాలైతే అమెరికా నిశ్చింతగా వుండవచ్చునన్న జోస్యం తప్పిపోయింది. ఇందుకు కారణం రష్యాలో కమ్యూనిజం వచ్చినా దేశీయ రాజకీయం పోలేదు. అందువల్ల దాని ప్రాదేశిక వాంఛను అరికట్టడంకోసం అమెరికా ముందడుగు వేయవలసివచ్చింది. ఇంతవరకు అమెరికా వాంఛ ఆశయం, వర్తకోపసహితమే. కాని, రష్యాను ఎదిరించడంలో అమెరికా తన అండన కేర్చిన దేశాలనదపడిచూస్తుంటే, అమెరికా రాజ్యసిద్ధాంతాలకు విరుద్ధంగా వర్తించే దేశాలకు సాయం పూర్తిగా అందడం, వాటికనుగుణంగా వర్తించే దేశాలను అమెరికా చిన్నచూపు చూడడం విచిత్రంగా వుంటున్నది. అట్లే, రష్యా తన సిద్ధాంతాలను కాలుపెట్టి నలరాచే కర్తలను బలపరచడంకూడా విచిత్రంగానే వున్నది.

ఈ వైచిత్ర్యంలోని మర్మం ఏమంటే, విభిన్నతత్త్వాలుగల దేశాలు పాతవాసనలను వదలకుండా, దేశీయ రాజకీయాలను అవలంబిస్తూ వుండడమే.

అధికార పూర్వకంగానో, అనధికార పూర్వకంగానో ఒక ప్రపంచ సమాఖ్య రూపొందవలెను. దానికిలొంగి దేశాలు వర్తించవలెను. విశ్వరాజ్యసమితి నిర్మాణమైనదందుకేగాని, దానివలన అపనికాలేదు. అనతిదీర్ఘకాలంలో జరుగబోవు అగ్రరాజ్య ముఖ్యుల - శిఖరముల శాంతిపర్వములంగా యిటువంటినిర్ణయం జరిగితే బాగుండును. పరిస్థితుల ప్రభావంచేత అట్టినిర్మాణం అసంభవంకాదు.

ఇట్టి భావనకు ఆధారాలు కొన్ని కన్పిస్తున్నవి. ఆటమిక్ ఆయుధాలు పోలెండు, జెక్ సేసు, జర్మనీలలో లేకుండా చేయుమని పోలిష్‌ప్రధాని అంటే, అట్టి నిరాయుధ - నిరాక్రమణ మండలంలో ఇటలీని చేర్చుమని యుగోస్లావియా ప్రధాని టిటో అంటున్నారు. దీనికితోడు ఆసియాలో అట్టి మండలాన్ని ఏర్పరచవలసిందని రష్యా కోరుతున్నది. మధ్యప్రాచ్యంలో నిరాక్రమణ ఒడంబడిక, సంయుక్తంగా ఆ ప్రాంతాన్ని వృద్ధిచేసే ఒడంబడిక అగ్రరాజ్యాలమధ్య కావలెనని మన ప్రధాని నెహ్రూ వాదించారు. ఆకాశ మార్గాన ఉపకరించే పరికరాలన్నీ శాంతికే, అనగా, దేశాల అభివృద్ధికొరకే వినియోగించవలెనన్నారు. దీనికి అమెరికా - రష్యాలు ఉభయులు అంగీకరించవచ్చును. అణ్వస్త్రాలను, యితర ఆయుధాలను, సేనలను ఉభయపక్షాలు తగ్గించవలెనన్నారు. ఇవన్నీ అమలు పరచడానికి తనిఖీచేసేదెవరు? ఎవరి అధ్వర్యాన యీ పనులన్నీ జరగవలెను? నలుగురి యొక్క నమ్మకంపొందిన ఒకసంస్థ యిందుకై సృష్టికావలెను. మేమన్నదీ అదేమాట.

* * *

తిమ్మారెడ్డికి మంచి ఆలోచన కలిగింది. ఉత్పత్తిదార్లనుంచి, వినియోగించే జనంవద్దకు వచ్చాడు. కొనుగోలుదార్లు సహకార సంఘాలు స్థాపించుకుని ధాన్యం ధరలను అదుపులో వుంచుకోమన్నాడు.

ఇది సవ్యమైన మార్గం. ఉత్పత్తిదార్లను, కొనుగోలుదార్లను దృష్టిలోవుంచుకుని, అన్ని వస్తువుల ధరలను సరసంగానూ, అదుపులోనూ వుంచవలసిన కృషి అందరి కర్తవ్యం.

అందువలన ధాన్యం ధరలసంగతి మాట్లాడేవారు సమగ్రదృష్టితో విషయాన్నిచర్చించి, లోకానికి తమ కోర్కెను బోధపరిస్తే, వారికి పాక్షికదృష్టి వున్నదనే నిందను భరించవలసిన అవసరంవుండదు. వారి కార్యక్రమంకూడా యిందువల్ల సుకరంకాగలదు.

వ్యవసాయాన్ని కృశింపజేసి దేశాన్ని బాగుచేయజూడడం కేవలం వెర్రితనం. అట్లే, సర్వసామాన్యంగా ప్రజలకు అందవలసిన ధాన్యాదులకు వుండకపోగా, అవి దొరకడం గగనమైపోతే, మన వ్యవసాయం వృద్ధిచెందీ లాభమేమిటిది? కృషితో నాస్తి దుర్భిక్షం అన్నారు. ఆ విధంగానే వుండవలెను. కృషిని వృద్ధిచేయడానికీ, దానిఫలితం అందరికీ చేకూరడానికీ అందరూ కృషిచేయవలెను.

—కొరవ 7-వ పేజీలో


**WANTED**

**Co-op. Supervisor.**

Applications are invited for post of a Co-operative Supervisor on a scale of pay of Rs. 40-2½-65 with usual allowances at Gvernment rates. The minimum qualification S. S. L. C. with Co-operative training. He should posses experience of three years in any Co-operative Land Mortgage Bank previously. He should furnish cash security of Rs 500 and Fidelity guarantee policy of Fire and General Insurance Co-oqerative Society for Rs. 1000 orunencumbered immovable property worth of Rs. 1000. Appplications should reach the President of the Nellore Co-operative Land Mortgage Bank Ltd., Nellore not later than 31 st March, 1958.

**కనిగిరి డి॥ ము॥ కోర్టులో**

S. C. 296 of 54. E. P. 518 of 56.

కమ్మ పేరయ్య ... —వాది.

అనుమాల లింగయ్య —ప్రతివాది.

ప్రతివాది కా॥ స్థిరాస్థిని జప్తు చేయించి వారి రూకలను కోరినారు. వేలం నోటీసు వాయిదా 25-3-1958 తేది. ఆక్షేపణలున్న వారు సదరు 11 గం॥కు పై కోర్టుకు హాజరై ఆక్షేపణలను తెలుపుకోవలయును.

—యస్. సత్యనారాయణ - వాదిఅడ్వకేటు.

**కరిణీకం ఖాళీ**

ఆత్మకూరు తాలూకా చేజెర్ల గ్రామ అసిస్టెంటు కరిణీకము ఖాళీగాయున్నది. ఈ ఖాళీ 28-11-58 తేది వరకు ఉండును. సర్కారు గ్రామకర్ణము పరీక్షలు ఒకటి రెండు భాగము లున్నా సర్వే ట్రైనింగు ప్యాసైనవా రైనను సదరు ఉద్యోగముకొరకు ఆత్మకూరు తహశీల్దారు వారికి 31-3-58 తేది లోపుల వివరములతోటి దరఖాస్తులు పంపుకొనవచ్చును.

—వి. శ్రీరాములు, తహసీల్దారు.

**ఆస్తివివాద ప్రకటన**

నా భర్త యినకొండ రామయ్య గారు కుటుంబ బాధ్యత తెలియకుండా మాకున్న ఆస్తిని దుర్వినియోగం చేయుచున్నారు. మా కుటుంబానికున్న ఆస్తిని నా భర్తగారు వృధా చేయుటకు హక్కు లేదు. నాకు మైనరు కుమారుడుగూడ వున్నాడు. ఈ పరిస్థితుల్లో వారికి యెవరైనా అప్పులిచ్చినా, ఆస్తిని అమానముంచుకున్నా, విక్రయించుకున్నా - వగైరా యేమిజరిగినప్పటికి మా ఆస్తిగాని, మేముగాని బద్ధులముగాము.

—ఇనకొండ రమణమ్మ,
గంగపట్నం.



## కాకినాడ ప్రి॥ సబార్డినేట్ కోర్టులో

O. S. 10 of 53. E. P. 137 of 56.

(1) చె. స్వర్ల సుబ్బరాజు (2) చె. స్వర్ల వర దయ్య (3) రవుల వెంకన్న (4) మి క్కిపాటి శలు పులు (5) గంధేటి ఏడుకొండలు (6) కొప్పుల వెంకటాద్రిపు (7) యీ సుబ్రహ్మణ్యం (8) యీ కేవసుబమూర్తి (9) యీ ముత్యాలమ్మ పాకేల - గొల్లపాలెం —వాదులు.

(1) చిట్టూరి సూర్యనారాయణ (2) కొమ్మన రామస్వామి-పాకేల-కాకినాడ-ప్రతివాదులు.

వాద్లు యీ నెంబరు డిక్రీ బాకీకిగాను 1.వ ప్రతివాది తా॥ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని 19-3-58 తేది పగలు 11 గం॥ లగాయతు పై కోర్టు యెదుట యేలము వేయుచున్నారు. పాడదలచినవారు యిస్తిహారు షరతులకు లోబడి పాడుకొనవచ్చును. ఇతర పాటదార్లతో పాటు వాదులుకూడ 2.వ ప్రతివాదికూడ పాడుకొనుటకు పిటీషను పెట్టువారు ఆక్షేపణలు వున్నవారు పై కోర్టువారితో మనవి చేసుకొనవలయును.

—: షెడ్యూలు :—

తూర్పు గోదావరిజిల్లా కాకినాడ తా॥ కాకినాడ సబురిజిస్ట్రారులో చేరిన కాకినాడ టవును చిట్టూరివారివీధిని దక్షిణ్రశేణినియున్న మునిసిపల్ అసెస్మెంటు 14/6048 ప్రస్తుతం 14/6910, డోర్ నెం 28-7-30 గల చిట్టూరి గవర్రాజు కృష్ణమూర్తి తిరపతయ్యగార్ల పేరున సమోదు కాబడినటువంటి ఇంటిలో 1.వ ప్రతివాది తా॥ 0-3-4 లు వాటా అనగా 1/5 వంతు అనిర్దిష్టపుఆస్తి మొత్తంఇంటికి హద్దులు:

1.వ ప్రతికి హద్దులు:- [తూ] అడారి పల్లయ్య, రాఘవులుగార్లయిల్లు కొంతమేర - ముత్తా జారిస్థలం కొంతమేర గ. 40 లు [ద] ముత్తా సర్వారాయుడుగారి ఖాళీస్థలం గ. 15 [ప] దంటేటి ఆదినారాయణగారి యిల్లు గ. 40 లు [ఉ] దంటేటి ఆదినారాయణగారి యిల్లు - రాజవీధి గ. 15 లు.

2.వప్రతి డిటో వీధిని ఉత్తరశ్రేణినియున్న అసెస్మెంటు నెం 7/2897, 7/2649 ర్లు గల యింటికి హద్దులు:- క్రొత్త నెం 14/6876 రు, డోర్ నెం 28-7-19 రు [తూ] చిట్టూరి కామరాజుగారి తా॥ కొట్టు గ. 25 లు [ద] రాజవీధి షుమారు గ. 5 లు [ప] సందుమార్గము షుమారు గ. 25 లు [ఉ] చిట్టూరి అచ్చయ్య, గవర్రాజుగార్ల తా॥ ఖాళీస్థలం షుమారు గ. 5.

3.వప్రతి డిటో గ్రామం తా॥ ఫ్యాక్టరీయిల్లు అని పిలువబడే చిట్టూరివారివీధికి ఉత్తరశ్రేణిని యున్న అసెస్మెంటు నెం 7/2888, పాత అసెస్మెంటు నెం 7/2580, క్రొత్త 14/3872 రు, డోర్ నెం. 28-6-6 రు గల యింటిలో Undivided గ్ వంతులో 1.వప్రతివాది తా॥ జాయింటు గ్ వంతుహక్కు అనగా మొత్తం యింటిలో 1/6 వంతు 1.వప్రతివాదికి హక్కు కలిగిన స్థిరాస్తివైనం:- [తూ] చిట్టూరి వెంకటాద్రిరాజుగారిల్లు కొంత, దొడ్డికొంత గ. 20 లు [ద] చిట్టూరి అచ్చయ్యవగైరాలు తా॥ యిల్లు కొంత - దొడ్డికొంత గ. 22 లు [ప] పోలా ప్రగడ కనకరాజు వగైరాలు స్థలం గ. 20 లు [ఉ] రాజవీధికొంత, పోలాప్రగడవారి ఖాళీ స్థలం గ. 22 లు. సదరు హద్దులమధ్యస్థమైన 3 ప్రతులలోయున్న యిల్లు, ఖాళీస్థలములు, తలుపులు, ద్వారబంధములు, పైకప్పు యీవక్తు యీజిమెంటు హక్కులుసహా.

1.వ ప్రతివాదికి హక్కుతనఖాలు లేవు.

ఖర్చులు:- 1.వలాటు రు. 1000/- లు.
2.వలాటు రు. 1000/- లు.
3.వలాటు రు. 1000/- లు.

—మాందాత చిట్టెన్న,
వాదుల అడ్వొకేటు - కాకినాడ.

# కుష్ఠువ్యాధి చికిత్సాలయ నిర్మాణానికి పూనుకోండి!

## క్షయాసుపత్రి క్రొత్తవార్డు శంఖుస్థాపనోత్సవంలో ముఖ్యమంత్రి ఉద్ఘాటన

ఈ నెల 6 తేది, నెల్లూరులోని ప్రభుత్వ సంక్షేమనిధి క్షయాసుపత్రిలో 20 పడకల వసతిగల క్రొత్తవార్డుకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు శంఖుస్థాపన గావించారు. ఆస్పత్రి ఆవరణంలోనే మరొక వసతిగృహానికికూడ ప్రారంభోత్సవం చేశారు.

20 పడకల వార్డుకు రేబాల కోదండరామరెడ్డి ధర్మసంఘంవారు (మోపూరు), ఔట్ పేషంట్ల వసతిగృహానికు శ్రీ మేనకూరు దశరధరామరెడ్డిగారు విరాళ మొసగారు.

ఆనాటి సభకు ఇరిగేషను ఎలక్ట్రిసిటీ మంత్రి శ్రీ కె. వి. నరసింగరావుగారధ్యక్షత వహించారు. మంత్రులు శ్రీ పి. తిమ్మారెడ్డి, శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, శ్రీ డి. సంజీవయ్య శాసనసభ్యులు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, శ్రీ వంగల్లు కోదండరామరెడ్డి, శ్రీ చెంగల్రాయ నాయుడు (చిత్తూరు), శ్రీ పెదతల రంగారెడ్డి (కర్నూలుజిల్లా) గారలు; పార్లమెంటు సభ్యులు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు నాటి కార్యక్రమంలో పాల్గొన్నారు. చాలమంది పురప్రముఖులు, అధికారవర్గం పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి తదితర మంత్రులకు క్షయాసుపత్రి సూపరింటెండెంటు డా. ఏ. భావనారాయణగారు స్వాగతమొసగి, ఆస్పత్రి వార్డులనన్నింటినీ మంత్రులకు చూపించారు.

సంక్షేమనిధి సంఘాధ్యక్షులు శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారు ముఖ్యమంత్రి తదితర మంత్రులకు ఘనమైన స్వాగతమిచ్చారు. ఇందరు మంత్రుల ఆగమనం క్షయాసుపత్రి భావి పురోగమనానికి శుభసూచకమన్నారు. క్షయాస్పత్రి అభివృద్ధిని వివరిస్తూ, అక్కడ కనుపించే భవనాలన్నీ దాతల ఉదారతవల్లనే వెలసినవనీ, ఇంతవరకు ప్రభుత్వపక్షాన ఏభవనం వెలయనలేదన్నారు. ఆస్పత్రిలో చాలినన్ని పడకల వసతిలేనందున సీటువచ్చేలోగా క్షయరోగులు చనిపోతున్నారన్నారు. సంక్షేమ సంఘ కార్యదర్శి శ్రీ ఒక్కేటి విశ్వనాథరావు సంఘ కోరికలు నివేదికను సమర్పిస్తూ, ఆస్పత్రిలో మంచినీటి సౌకర్యం కల్పించమనీ, ఇంకా ఎక్కువవార్డులు నిర్మించమనీ ప్రభుత్వమును కోరారు.

పిమ్మట సభాధ్యక్షులు శ్రీ కె. వి. నరసింగరావు మాట్లాడుతూ, నెల్లూరు క్షయాసుపత్రిలో ప్రవేశించగనే తనకు జ్ఞానోదయం కలిగిందన్నారు. ఇక్కడ ఆదర్శప్రాయంగా పనులు జరుగుతున్నందుకు సంతోషం ప్రకటించారు. ఇక్కడ ప్రజల ప్రభుత్వ పరస్పర సహాకారం కార్యరూపం ధరించినదనీ, ప్రజలు ప్రభుత్వం ఒకటైనప్పుడు విశేషంగా మేలు జరుగగలదనే దీని రుజువు పర్చబడిందనీ చెప్పారు. క్షయాసుపత్రి అభివృద్ధికి తోడ్పడిన దాతలందరికీ అభినందనా లందజేశారు. ఇతర జిల్లాలవారు "నెల్లూరు ఆదర్శమును" ముందుకు గొంపోవాలని విజ్ఞప్తి చేశారు.

### ముఖ్యమంత్రి ప్రసంగం

తర్వాత ముఖ్యమంత్రిగారు ప్రసంగిస్తూ, చాలకాలంగా తాను నెల్లూరుకు వస్తూవున్నాననీ, కాని క్షయాసుపత్రిని సందర్శించే అవకాశం కలుగలేదనీ, కాని ఇంతబాగుగా ఆస్పత్రి అభివృద్ధి చెందినదనితాను వూహించలేదన్నారు. ప్రభుత్వంనుండి ఏ సహాయం లభించకపోయినందువల్లనే దాతల ఔదార్యానికి దారితీసిందేమోనన్నారు. అమెరికా, కెనడా దేశాలనుండి క్రైస్తవమత ప్రచారసంస్థలువచ్చి ఆస్పత్రులు కట్టగా, మన ధనవంతులు ఔదార్యం ప్రదర్శించకపోవడం మంచిదికాదన్నారు. దాతలుగావుండే భాగ్యం ఏకొందరికో లభిస్తుందన్నారు. క్షయాస్పత్రికి వుదారంగా దానమిచ్చిన దాతలకు ధన్యవాదాలర్పించారు. బాధపడేవ్యక్తికి సేవచేయడం గొప్ప విషయమనీ, యీ అవకాశం జీవితంలో డాక్టర్లకే కలుగుతుందనీ, డాక్టర్లంటే తాను, గోపాలరెడ్డివంటి డాక్టర్లుకాదనీ, మెడికల్ డాక్టర్లనే భలోక్తి విసరారు.

ఆస్పత్రిలో మంచినీరులేదని తనతో రోగులు చెప్పారనీ, మంచినీటి వసతి కల్పించమని నగరపాలకులు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డికి విజ్ఞప్తి చేస్తూ, కార్యదక్షతకు పట్టుదలకు ఏ. సి. సుబ్బారెడ్డికి మించినవారు లేరనీ, వారు మనస్సుపెట్టితే యీ కార్యం సులభంగా పరిష్కారం కాగలదంటూ, అందుకై మంత్రులకిచ్చిన పూలమాలలన్నీ శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డికే అంకితమిస్తున్నానని చెప్పారు.

కుష్ఠువ్యాధి నిర్మూలనకు సాయపడుటకు పూనుకున్న శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారిని అభినందిస్తూ, కుష్ఠువ్యాధి క్లినిక్ నిర్మాణానికి వెంటనే పూనుకోవలసిందిగా శ్రీ సంజీవరెడ్డి కోరారు. కర్మార్కర్‌తో మాట్లాడి క్లినిక్ కు లక్షరూపాయ లిప్పించేందుకు ప్రయత్నిస్తానని చెప్తూ, ప్రభుత్వ సహాయంకోసం వేచివుండక, సత్వరమే క్లినిక్ నిర్మాణానికి పూనుకోమనీ, ప్రారంభిస్తే ప్రభుత్వ సహాయం దానంతటదే వస్తుం దన్నారు ముఖ్యమంత్రిగారు.

శ్రీ ఆర్. కె. ధర్మసంఘం తరఫున శ్రీ రేబాల దశరధరామరెడ్డిగారు వందన సమర్పణం చేశారు.

◆ ◆ ◆

సాయంత్రం ముఖ్యమంత్రి వ్యవసాయ పశుప్రదర్శనమును, పెద్దాసుపత్రిని, పోలీస్ స్త్రీల అంబర్ చరఖా కేంద్రమును సందర్శించారు. —మా. వి.

## కావేరివాగు

(3 వ పేజీ తరవాయి)

సరదా అన్నారు. ఇది నావృత్తిఅని చెప్తున్నాను. మనకొవ్వరో ధనంతెచ్చి అయాచితంగా యివ్వరు. ప్రజలనుండి పన్నులు వసూలుచేసి ప్రజలక్షేమంకోసంఖర్చుచేయాల. అలాచేయకపోతే మన కర్తవ్యాన్ని విస్మరించిన వారమౌతాము. ఆర్థిక మంత్రిగా వుంటూ, ప్రజాభిమానం కోల్పోయినా లెక్కలేదు. ఓట్లియ్యవద్దు. పీడిస్తారు

అంతేకదా!" అని ఉద్రేకపూరితంగా డా॥ గోపాలరెడ్డిగారు మాట్లాడారు.

తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తిరుపతినాయుడు మానంగా వుంటూ కార్యాలు సాధిస్తారనీ, యీ స్కీము విషయంలో వారికృషి చాలకలదనీ, తనకు ఆయన చేదోడు వాదోడుగా వుంటున్నందుకు శ్రీ గోపాలరెడ్డిగారు కృతజ్ఞతాభివందనాలందచేశారు. ఆత్మకూరు ప్రజలు యింకా యిట్టి అనేకస్కీముల ప్రారంభోత్సవాలు జరుపుకోవాలని ఆశీర్వదించారు.

స్పెషల్ చీఫ్ ఇంజనీయరు శ్రీ వెంకటకృష్ణయ్యర్ తనకు డా॥ గోపాలరెడ్డిగారితో గల పరిచయమును ప్రస్తావించి ఇర్రిగేషన్ విషయంలో వారిప్రత్యేకశ్రద్ధను వివరించారు. స్థానిక కార్మికశక్తితోనే కావేరువాగు జలాశయ పథకమును నిర్మించుకోవాలని సలహాయిచ్చారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మన్నేపల్లి హనుమంతరావు మాట్లాడుతూ, మన ప్రజల దుస్థితినిచూచి శ్రీ గోపాలరెడ్డిగారెంతో బాధపడుతుంటారనీ, మన జిల్లాకు ఆయనచేసిన సేవ నిరంతరం సంస్మరణీయమైనదని చెప్పారు. ఆత్మకూరు తాలూకాలో యితర స్కీములను శాంక్షన్ చేయాలనీ, పంటలుపోయిన ప్రాంతాల్లో శిస్తులురిమిషన్ యిప్పించాలని మంత్రిగారిని కోరారు.

## కావేరువాగు స్కీముపివరాలు

నెల్లూరు పి. డబ్లు. డి. ఎక్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ యస్. వి. చలపతిరావుగారు కావేరి వాగు జలాశయ పథకమును వివరించారు. ఈ జలాశయం ఆత్మకూరు ఉదయగిరి తాలూకా సరిహద్దులలో నిర్మించబడుతున్నదనీ, ఇది ఆత్మకూరు తాలూకాలోని గుండ్లపేడు, పడకండ్ల, అరవేడు, గ్రామాలలో 600 ఎకరాల భూమికి నీటిసరఫరా చేయగలదనీ, దీనివ్యయం రు. 2,86,630/-లనీ, ఎకరా 1-కి రు. 470/-లు మాత్రమే అగుననీ, ఈ జలాశయం కట్టఎత్తు 26 అడుగులనీ, కట్ట వెడల్పు 6 అడుగులనీ, ఇందులో 1230 లక్షల ఘనపుటడుగుల నీరు నిల్వచేయబడుననీ; ఈ జలాశయ నిర్మాణంవల్ల 300 టన్నుల అదనపు ధాన్యం పండగలదనీ, దీనిమీద నూటికి 5. 13 వంతులు ఆర్థికలాభం గిట్టుబాటు కాగలదనీ, యీ స్కీము యీ ప్రాంత ప్రజలకు వరప్రసాదం వంటిదన్నారు.

పిడికిటి సుబ్బానాయుడు మంత్రిగారికి ఒక విజ్ఞాపన పత్రిం సమర్పిస్తూ, జలాశయం ఆయకట్టు 750 ఎకరాలకు పెంచాలని కోరారు.

చీఫ్ ఇంజనీరు శ్రీ ఏ. ఆర్. వెంకట్రామన్ వందనసమర్పణంతో కార్యక్రమం ముగిసినది.

* * *

ఆత్మకూరు తాలూకా వివిధప్రాంతాలనుండి రైతులువచ్చి శ్రీ గోపాలరెడ్డిగారికి, ఇంజనీర్లకు అనేక విజ్ఞాపన పత్రాలు సమర్పించారు. —మా. వి.

పసిరికలు -
- కామెర్లు
భయపడపనిలేదు
*
డాక్టరు పి. రామయ్యంగారు,
రంగనాయకులపేట — నెల్లూరు.

## శ్రీమద్రామాయణము

(2-వ పేజీతరువాయి)

మహోత్తర్తమున సుగ్రీవుని రాజ్యాభిషిక్తుని గావింపుడు" అని సెలవిచ్చి సుగ్రీవుంగాంచి, "సుగ్రీవా! నీ అన్న కొమరుడు, వినీతుండు, ధైర్యవంతుండైన అంగదునికి యువరాజ్యాభిషేకము గావింపుము. ఇప్పుడు వర్షాకాలము ప్రవేశించినది. వార్షికము నాలుగు మాసములలో శ్రావణమాసము ప్రారంభమైనది. కాన సీతను వెదుకుటకు ఇది తగిన సమయముకాదు. నీ నిలయమునకుం బొమ్ము. నేను లక్ష్మణసమేతుడనై ఈ ఋశ్యమూక పర్వతమునే వేచియుండెదను. కార్తీక మాసము రాంగానే సీతాన్వేషణము చేయుదము. అదియే మన కర్తవ్యము" అని చెప్పంగా సుగ్రీవుండు రాముని ఆజ్ఞవడసి సపరివారముగా కిష్కింధానగరమునకు తరలెను. తదుపరి వానరముఖ్యులు శుభసమయమున వారి సుగ్రీవునికి యథాశాస్త్రవిధిని పట్టాభిషేకముం జేసిరి. రాముని యానతిచొప్పున సుగ్రీవుండు అంగదుని యువరాజుంజేసి, స్వపత్ని రుమనుగూడి ఆనందానందముతో కాలము గడుపుచుండెను. శ్రీరామచంద్రుండు తమ్మునితోడ ప్రస్రవణ పర్వతముచేరి నివాసయోగ్యమైన కొండగుహయందు వసించుచుండెను. (సశేషము)

## పంచాంగం

నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

### శుభ ముహూర్తములు లేవు

మార్చి 12 తేదీ మొదలు ఏప్రెల్ 5 తేదీ వరకు వైవాహికాది ముహూర్తములు లేవు.

### మార్చి తిథులు

| | | | |
|---|---|---|---|
| 15 శని | దశమి | ఉ. 8-14 గం.వ. |
| 16 ఆది | ఏకాదశి | ఉ. 8-44 ,, |
| 17 సోమ | ద్వాదశి | ఉ. 9-41 ,, |
| 18 మంగళ | త్రయోదశి | ప. 11-00 ,, |
| 19 బుధ | చతుర్దశి | ప. 12-37 ,, |
| 20 గురు | ● అమావాస్య | మ. 2-24 ,, |

విళంబి సంవత్సరాది

| | | |
|---|---|---|
| 21 శుక్ర | విళంబి, చైత్ర శుద్ధ పాడ్యమి | సా. 4-18 ,, |

# మెట్రిక్ పద్ధతి

## తూనికలు, కొలతలు అమలు




ఈనాడు దేశమంతటికీ వర్తించే ఒకే విధమైన తూకాలు, కొలతల పద్ధతి మనకు లేదు. వివిధ ప్రాంతాలలో సుమారుగా 143 వివిధ పద్ధతులు అమలులో వున్నాయి. అన్ని పద్ధతులు వుండడం వలన, తూకాలలో ఎన్నో తకరారులు జరుగుతున్నాయి. ఇలాగు కాక, మెట్రిక్ తూనికలు, కొలతల పద్ధతి దేశమంతటిలోనూ అమలులోనికి వస్తే, దశాంశ పద్ధతి మూలకం దృష్ట్యా, మనకు లెక్కలు కట్టడం బహు తేలిక అవుతుంది, అన్ని విధాలా సౌకర్యంగా వుంటుంది. తూనికలు, కొలతల ప్రమాణీకరణ చట్టం (1956) ప్రకారం మెట్రిక్ పద్ధతిలో మూల ప్రమాణాలు నిర్ణయింపబడ్డాయి. ప్రజలకు ఏ విధమైన ఇబ్బంది, అసౌకర్యమూ లేకుండా ఈ పద్ధతి క్రమంగా అమలుపరుస్తారు.

ఈ పద్ధతి ప్రవేశపెట్టబడిన ప్రాంతాలలోనూ, వ్యాపారాలలోనూ ఆ తరువాతకూడా పాత పద్ధతి తూనికలు, కొలతలు మరి మూడేళ్లపాటు వాడుకోనిస్తారు.

**1958 అక్టోబరునుండి**
**మెట్రిక్ పద్ధతి**
**తూనికలు కొలతలు**
**ప్రవేశపెడతారు**

**మెట్రిక్**
**తూనికలు**
**తెలుసుకోండి**

DA-57/240



పోలికతో మూల ప్రమాణం
కిలోగ్రాం = (3½ శేర్లు — 1 తు. 24 [illegible])
లేక 2 పౌండ్లు 3 ఔన్సులు

### చిన్న ప్రమాణాలు

10 మిల్లిగ్రాములు = 1 సెంటిగ్రాము
10 సెంటిగ్రాములు = 1 డెసిగ్రాము
10 డెసిగ్రాములు = 1 గ్రాము
10 గ్రాములు = 1 డెకాగ్రాము
10 డెకాగ్రాములు = 1 హెక్టోగ్రాము
10 హెక్టోగ్రాములు = 1 కిలోగ్రాము

### పెద్ద ప్రమాణాలు

100 కిలోగ్రాములు = 1 క్వింటల్
10 క్వింటల్స్ లేక 1000 కిలోగ్రాములు = 1 మెట్రిక్ టన్ను

1

భారత ప్రభుత్వంవారిచే జారీచేయబడినది

# హైదరాబాద్ లేఖ

*** మా విలేకరి ***

## పార్టీలో సభ్యుల విజృంభణ

ఈ బడ్జెటు సమావేశం సందర్భంలో, శ్రీ నీలం సంజీవరెడ్డిగారి నాయకత్వంపట్ల విశ్వాస రాహిత్య తీర్మానం వస్తుందని ఎవరైనా ఆశించివుంటే వారికి నిరాశతప్పదని నిస్సంకోచంగా చెప్పవచ్చును. బడ్జెటుపై జరిగిన చర్చల్లో 1957–58 సంవత్సరపు సవరింపు అంచనాల ప్రకారం, అభివృద్ధిపనుల నిమిత్తం ఖర్చుపెట్టడంలో తెలంగాణాకు అన్యాయం జరిగిందని డాక్టర్ చెన్నారెడ్డి అంకెలను ఎత్తి చూపితే, తెలంగాణా ఉద్యోగుల ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని శ్రీ ఎమ్. ఎస్. రాజలింగం చెప్పారు. అన్నివిధాల వెనుకబడివున్న తెలంగాణా జిల్లాలలో స్థానికుల ఔదార్యంతో వెలసిన కళాశాలలు, విద్యాలయాలు, ప్రభుత్వ సహాయంలేకుండా కృశించి పోతున్నాయని శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావు వివరించారు. వెనుకబడిన తెలంగాణాకు సహాయం చేయమని కోరితే వారికి సంకుచితత్వం, ప్రాంతీయతత్వం అంటగట్టడం న్యాయంకాదని శ్రీ గాదె లచ్చన్న అన్నారు. కేవలం మెజారిటీ దృష్టితోనే పరిపాలన జరుగుతున్నదన్నారు. కులతత్వ భూయిష్టమైనది రాజ్యమని శ్రీ కేముల కూర్మయ్య ఆరోపించారు. ఈ విధంగా శ్రీ సంజీవరెడ్డి నాయకత్వంపట్ల, పరిపాలనా విధానంపట్లం, అసంతృప్తి, వ్యతిరేకత, మొట్ట మొదటిసారిగా, 16 మాసాల తరువాత, బహిరంగంగా బయట పడింది.

గతవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఈ వ్యతిరేకత యింకా విజృంభించింది. పాఠ్యపుస్తకాల ప్రచురణ జాతీయం లాంటి ప్రధానమైన నిర్ణయాలు పార్టీవారిని సంప్రదించకుండా ఎందుకుచేశారు? దీని అవసరం ఏమిటి? దీనివలన లాభంఏమిటి? పెండలైన ప్రశ్నపరంపరల తరువాత, కందుల ఓబులరెడ్డిగారి ప్రసంగంతో సమావేశచర్చలు రక్తికట్టాయని తెలుస్తోంది. పరిపాలనలో బంధుమిత్రులపట్ల పక్షపాతం, బస్సుపర్మిట్ల వ్యవహారంలో ఈ తతంగం ప్రస్ఫుటంగా వుందనీ, కడపజిల్లాలోను, రాయలసీమలోని ఇతర ప్రాంతాలలోను, మొదటనుంచీ జరుగుతున్న హత్యలు ఇంకా హెచ్చిపోయాయనీ, రాజకీయంగా పలుకుబడి కలవారే ఈ దురంతాలకు కారకులనీ, వారివలన పోలీసు అధికార్లు తమ విధులను నిర్వహించలేక పోతున్నారనీ ఆరోపించారు.

అంతరంగికశాఖ మంత్రి కొండా వెంకటరంగారెడ్డిగారు లేచి మాట్లాడుతూ, పలుకుబడి కలిగినవ్యక్తులు తమ ప్రాబల్యంతో శాంతి భద్రతలను సంరక్షించడంలో అడ్డు తగులుతున్నారనీ, ఒకానొక హత్యసందర్భంలో విచారణ ఎందుకు జరగలేదని ఒక జిల్లా పోలీసు అధికారిని తాను ప్రశ్నిస్తే, ఫలానా నాయకుడు అడ్డుతగులుతున్నాడని చెప్పాడని, ఇలాంటివి జరిగితే ఇక ఆంధ్రలోకూడా కమ్యూనిస్టురాజ్యం తప్పదని, తానుమాత్రం ఇక దీనిని సహించబోవడంలేదనీ, ఇంతవరకు ఊరుకున్నా, ఇక మౌనం వహించేది లేదని అన్నారట.

నేను మంత్రిద్రోహం చేస్తున్నానని కొందరు ప్రచారం చేస్తున్నారట. నాకి నిరాశతప్పదు. అసలు సంజీవరెడ్డిగారి నాయకత్వంపట్ల పరిపాలనా విశ్వాసాన్ని ప్రకటించే తీర్మానాన్ని ప్రవేశపెడ్తాను. అప్పుడు ఎవరి బలమెంతో తెలిసిపోతుందని కళా వెంకటరావు చెప్పారు. ఓబులరెడ్డిగారుచేసిన ఆరోపణలపట్ల విచారణచేయించాలి. వీటిని ఎవరు సహించినా, నేనుమాత్రం సహించలేనని కూడా అన్నారట.

అధ్యక్షత వహించిన పార్టీనాయకుడు మాత్రం కళా వెంకట్రావుగారుచేసిన రెండు ప్రతిపాదనలపట్ల అంత ఉత్సాహాన్ని ప్రదర్శించక పోవడానికి ఆయన మూకీభావమే కారణమని భావిస్తున్నారు.

బస్సు పర్మిట్లతో తనకేమీ సంబంధం లేదనీ, తను వాటికోసం ఎవ్వరూ ఆశించ లేదని పార్టీ విప్ శ్రీ పిడతల రంగారెడ్డి అన్నారట.

బుగారం నియోజకవర్గం ఎన్నికల ఫలితం మనస్సులో పెట్టుకొని కాబోలు తమ ప్రాంతాల్లోకి ఎన్నికలు జరుగుతుంటే కాంగ్రెసునాయకులు, శాసనసభ్యులు, ఇళ్ళల్లో వుండికూడా కాలక్షేపకుండా వ్యవహరిస్తున్నారనీ, అందువల్ల కాంగ్రెసు వోటమి సంభవిస్తున్నదని స్టేట్.పార్టీ దళ మంత్రి (ఆయన్ను స్థానిక పత్రికలవాళ్లు "మినిస్టర్ ఫర్ ఇర్రిటేషన్" అంటారు) ప్రసంగించగా, అసలు ఎవరినిఅయితే నర్సింగరావుగారు నిందిస్తున్నారో, వారే, ఆయనను రాజకీయాలలో ప్రవేశం కల్పించారని, ఇవాళ వార్నీ, అలాగే ఎంతో కాలంగా కాంగ్రెసు సేవించిన వారిని నర్సింగరావుగారు కాంగ్రెసులోనుంచి వెళ్ళగొట్టే ప్రయత్నం చేస్తున్నారనీ కొండా వెంకటరంగారెడ్డిగారు సమాధానం ఇచ్చారట.

కాంగ్రెసువాదుల అనైక్యతవల్ల చాలా వుపఎన్నికల్లో కాంగ్రెసు అపజయం పొందుతున్నదని సంజీవరెడ్డిగారు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారట.

### మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం

(14 తేది వుదయం వార్త)

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్ యీనెల 25 తేది హైదరాబాద్ వచ్చినపుడు, శ్రీ సంజీవరెడ్డిగారిపై అవిశ్వాస తీర్మానానికి నోటీసు యిచ్చుటకు బ్రహ్మాండమైన ప్రయత్నం జరుగుతున్నది. సంతకాల సేకరణ సాగుతున్నది. శాసన సభ్యుల హాస్టలులో సందడి ఎక్కువగా కనుపిస్తున్నది మంత్రులుగూడా హాస్టలులో తరచుకనుపిస్తున్నారు. పర్యవసానం ఎట్లావుంటుందో కాంగ్రెస్ అధ్యక్షుడు వచ్చినతర్వాతగాని తెలకపోవచ్చు.

ఇవన్నీ ఎలావున్నా, వీటిని లెక్క చేయవలసిన స్థితిలో సంజీవరెడ్డిగారు లేరనే చెప్పవలసివుంటుంది. ఒక్కవారం తిరక్కముందే మళ్ళీ జరిగిన పార్టీసమావేశంలో పాఠ్యగ్రం

—కొరవ 7-వ పేజీలో




Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press. 170. Thipparaiuvari St. Nellore.